





హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 267 ఆదివారం 1 నవంబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

ఎల్‌నినో ప్రభావం ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు



నాలుగు జిల్లాల్లో సింగూరు ప్రత్యామ్నాయానికి రూ.120 కోట్లు

ఇతర జిల్లాలకు ఒక్కోటి రూ.కోటి చొప్పున నిధులు

బోరుబావులు, ట్యాంకర్లతో నీటి సరఫరాకు ఏర్పాట్లు

స్థానిక నీటి వనరులను అందుబాటులో ఉంచాలని ఆదేశం

యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న గవర్నర్ దంపతులు..



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ఆయన సతీమణి జానకి శుక్లా దర్శించుకున్నారు. శ్రీ జనార్దనానంద సరస్వతి స్వామి సంస్మృతి ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్టోబర్ 28 నుంచి దేవస్థానంలో తెలంగాణ వేద విద్వన్మహాసభలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి శనివారం గవర్నర్ దంపతులు హాజరయ్యారు.

మరో న్యాయమూర్తి బాధ్యతల స్వీకరణ.. దీన్ని తిరుగుబాటుగా అభివర్ణన

విదేశీ పర్యటనను మధ్యలోనే రద్దు చేసుకుని తిరిగివచ్చిన పోలాండ్ అధ్యక్షుడు

చట్టబద్ధ పాలన పునరుద్ధరణ కష్టమైన ప్రక్రియే అన్న ప్రధాని డొనాల్డ్ టస్క్

గత ప్రభుత్వ నియామకాలతో దేశంలో ముదిరిన న్యాయ సంక్షోభం



బంగ్లాదేశ్‌లో మళ్లీ భారత్ వ్యతిరేక నినాదాలు.. తారిఖ్ రెహ్మాన్ ప్రభుత్వం పై నిరసనలు

విద్యుత్ కోతలు, గ్యాస్ కొరత పై ప్రజాగ్రహం

బంగ్లాదేశ్ హోం, ఇంధన మంత్రుల రాజీనామాకు డిమాండ్

గంగా జలాల ఒప్పందం పై నహీద్ ఇస్లాం హెచ్చరిక

తెలంగాణలో క్రాప్ హాలిడే పై మంత్రి తుమ్మల క్లారిటీ



రాష్ట్రంలో క్రాప్ హాలిడే పై తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్లారిటీ ఇచ్చారు. తెలంగాణలో ప్రభుత్వం ఎక్కడా క్రాప్ హాలిడే ప్రకటించలేదని స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లో మీడియాతో మంత్రి తుమ్మల మాట్లాడారు. క్రాప్ హాలిడే పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న ప్రచారం అవాస్తవమని.. రైతులు ఈ విషయాన్ని నమ్మొద్దని అన్నారు.

ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ప్రధాని మోదీ అభినందనలు

జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్ ద్వారా ఎన్‌వీఎస్-03 ఉపగ్రహం విజయవంతం

స్వదేశీ నావిగేషన్ వ్యవస్థ 'నావిక్' బలోపేతం అవుతుందని వెల్లడి

కీలక సాంకేతికతల్లో ఆత్మనిర్భరతకు ఈ ప్రయోగం దోహదపడుతుందని వ్యాఖ్య




బ్యాంకు ఆస్తుల విలువను ఉద్దేశపూర్వకంగా తగ్గిస్తున్నారని ఆరోపణ



రిజర్వ్ ధర కంటే తక్కువకు బిడ్లు వస్తే నిబంధనలు మార్చడం పై ప్రశ్నలు

ఉద్యోగుల ఆందోళనలను కేంద్రం ఎందుకు పట్టించుకోవడం లేదని మండిపాటు



ప్రజల జ్ఞాపకాల నుంచి పటేల్ ను చెరిపేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని ఆరోపణ

దేశ సమైక్యతకు పటేల్ కృషి చేశారన్న అమిత్ షా

అవిభాజ్య భారతదేశ నిర్మాణానికి పునాది వేశారని వ్యాఖ్య

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌కు దక్కాల్సిన గౌరవం కాంగ్రెస్ పాలనలో లభించలేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఆయనను పక్కనపెట్టి, ప్రజల జ్ఞాపకాల నుంచి చెరిపేసేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రయత్నించిందని ఆరోపించారు.

యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న గవర్నర్ దంపతులు..

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ఆయన సతీమణి జానకి శుక్లా దర్శించుకున్నారు. శ్రీ జనార్దనానంద సరస్వతి స్వామి సంస్మృతి ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్టోబర్ 28 నుంచి దేవస్థానంలో తెలంగాణ వేద విద్వన్మహాసభలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి శనివారం గవర్నర్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్టపై ఉన్న అతిథి గృహం వద్దకు చేరుకున్న గవర్నర్‌కు మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఘనస్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ దంపతులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోగా.. అర్చకులు వేదమంత్రాలతో వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి భవానీ శంకర్ స్వామివారి జ్ఞాపికతో పాటు ప్రసాదాలను గవర్నర్‌కు అందజేశారు. అనంతరం దేవస్థానం రూపొందించిన 2027 నూతన వార్షిక క్యాలెండర్‌ను శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి భవానీ శంకర్, జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు సభ్యుడు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావం ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ప్రత్యామ్నాయ తాగునీటి ఏర్పాట్ల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేసింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో సింగూరు ప్రత్యామ్నాయ తాగునీటి అవసరాల కోసం రూ.120 కోట్లు కేటాయించినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. ఇతర జిల్లాల్లో తక్షణ అవసరాల కోసం ఒక్కో జిల్లాకు రూ.కోటి చొప్పున నిధులు ఆమోదించినట్లు తెలిపారు. రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై శనివారం ఉదయం మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటి ఎద్దడి ఎదురయ్యే ప్రాంతాల్లో స్థానిక నీటి వనరులను వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట బోరుబావులను అద్దెకు తీసుకోవడంతో పాటు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు రవాణా ఏర్పాట్లు చేయాలని సూచించారు. చేతిపంపులు, సింగిల్ ఫేజ్, త్రీ ఫేజ్ నీటి సరఫరా పథకాలు, బావులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మిషన్ భగీరథ సరఫరాకు అంతరాయం ఏర్పడే గ్రామాలు, భూగర్భ జలాలు అడుగంటిన ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. నీటి పొదుపు, ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇటీవల హైదరాబాద్, మేడ్చల్, ఖమ్మం, యాదాద్రి తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని సీతక్క సూచించారు. తాగునీటి వనరుల వద్ద ఉన్న ఇంకుడు గుంతలు, మ్యాజిక్ పిట్లలోకి నీరు చేరేలా చూడాలని, నిర్మాణంలో ఉన్న పనులను రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

తెలంగాణలో క్రాప్ హాలిడే పై మంత్రి తుమ్మల క్లారిటీ

రాష్ట్రంలో క్రాప్ హాలిడేపై తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్లారిటీ ఇచ్చారు. తెలంగాణలో ప్రభుత్వం ఎక్కడా క్రాప్ హాలిడే ప్రకటించలేదని స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లో మీడియాతో మంత్రి తుమ్మల మాట్లాడారు. క్రాప్ హాలిడేపై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న ప్రచారం అవాస్తవమని.. రైతులు ఈ విషయాన్ని నమ్మొద్దని అన్నారు. ఎల్‌నినో ప్రపంచవ్యాప్త విపత్తు అని.. ఈ విషయంలో ముందస్తు జాగ్రత్తలను తాము తీసుకుంటున్నామని తెలిపారు. ఆరు నెలలుగా రైతన్నలకు ఎల్‌నినోపై అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అధిక నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా ఆరుతడి, సమీకృత పంటల సాగుకు ప్రోత్సాహం కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు.

రైతన్నలు ఆయిల్‌పామ్ సాగు వైపు మొగ్గు చూపాలి..

ప్రతి వారం వాతావరణం, వర్షపాతం, భూగర్భ జలాల వివరాలను అన్నదాతలకు చేరవేస్తున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. రైతులకు సబ్సిడీపై ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో 365 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించి, రైతన్నలకు అండగా తమ ప్రభుత్వం ఉందని స్పష్టం చేశారు. ఖరీఫ్ పంటలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అన్నదాతలకు కనీస మద్దతు ధర కంటే ఎక్కువ ధర లభిస్తోందని తెలిపారు. రైతన్నలను నష్టాల నుంచి కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు దీర్ఘకాలిక ఆదాయం వస్తోందని.. ప్రభుత్వ ప్రోత్సాహకాలు కల్పిస్తోందని వెల్లడించారు. నవంబర్ నుంచి మార్చి వరకు మొత్తం 35.21 లక్షల ఆయిల్‌పామ్ మొక్కలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. రైతన్నలు ఆయిల్‌పామ్ సాగు వైపు మొగ్గు చూపాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ప్రధాని మోదీ అభినందనలు

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఖాతాలో మరో అద్భుత విజయం చేరింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలో ఉన్న సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్ ద్వారా ఎన్‌వీఎస్-03 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల బృందాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు. "జీఎస్ఎల్వీ-ఎఫ్18 ద్వారా ఎన్‌వీఎస్-03 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు నా అభినందనలు. మన స్వదేశీ నావిగేషన్ వ్యవస్థ 'నావిక్'ను బలోపేతం చేయడంలో ఈ ప్రయోగం ఒక ముఖ్యమైన ముందడుగు" అని ఆయన పేర్కొన్నారు. అత్యాధునిక సామర్థ్యాలతో కూడిన ఈ ఉపగ్రహం, కీలక సాంకేతికతల్లో దేశం ఆత్మనిర్భరత సాధించేందుకు మరింత దోహదపడుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన నావిగేషన్ సేవలు అందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. మన అంతరిక్ష శాస్త్రవేత్తల అంకితభావం, నైపుణ్యం దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నాయని మోదీ కొనియాడారు. 'నావిగేషన్ విత్ ఇండియన్ కాన్స్టలేషన్' (నావిక్) అనేది భారత్ సొంతంగా అభివృద్ధి చేసుకున్న ప్రాంతీయ నావిగేషన్ వ్యవస్థ. అమెరికాకు చెందిన జీపీఎస్ తరహాలోనే ఇది పనిచేస్తుంది. దేశ భద్రత, రవాణా, విపత్తుల నిర్వహణ, పౌర సేవలు వంటి అనేక రంగాల్లో కచ్చితమైన పొజిషనింగ్, టైమింగ్ సేవలను అందించడం దీని లక్ష్యం. ప్రస్తుతం ప్రయోగించిన ఎన్‌వీఎస్-03, నావిక్ కోసం రూపొందించిన రెండో తరం ఉపగ్రహాల్లో ఒకటి. ఇది నావిక్ వ్యవస్థకు మరింత శక్తిని అందించి, దాని సేవలను మరింత విస్తృతం చేయనుంది. ఈ ఉపగ్రహంలో స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన అటామిక్ క్లాక్ ఉండటం విశేషం. ఈ విజయంతో అంతరిక్ష రంగంలో స్వావలంబన దిశగా భారత్ మరో కీలక ముందడుగు వేసినట్లయింది.

బ్యాంకు ఆస్తుల విలువను ఉద్దేశపూర్వకంగా తగ్గిస్తున్నారని ఆరోపణ

ఐడీబీఐ బ్యాంకు ప్రైవేటీకరణ ప్రతిపాదనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకులు జాతి సంపదని, వాటి విలువను ఉద్దేశపూర్వకంగా తక్కువ చేసి అమ్మజూపడంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పలు కీలక ప్రశ్నలు సంధించారు. "ఐడీబీఐ బ్యాంకు విలువను తక్కువగా అంచనా వేస్తున్నారనే నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. రిజర్వ్ ధర కంటే తక్కువకు బిడ్లు వచ్చినప్పుడు నిబంధనలు, మదింపు పద్ధతులను ఎందుకు మార్చారు? ఐడీబీఐ ఉద్యోగులు లేవనెత్తుతున్న ఆందోళనలను ఎందుకు పట్టించుకోవడం లేదు?" అని కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రధాన నగరాల్లో బ్యాంకుకు అత్యంత విలువైన భూములు, స్థిరాస్తులు ఉన్నాయని, వాటి విలువను సరిగ్గా లెక్కించారా? లేదా? అని నిలదీశారు. "ప్రతిష్ఠాత్మకమైన ప్రభుత్వ రంగ బ్యాంకును ప్రైవేటుపరం చేసే ముందు కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు స్పష్టమైన సమాధానాలు చెప్పాలి. ఇంత తొందర ఎందుకు?" అని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్‌లో మళ్లీ భారత్ వ్యతిరేక నినాదాలు.. తారిఖ్ రెహ్మాన్ ప్రభుత్వం పై నిరసనలు

బంగ్లాదేశ్‌లో మరోసారి భారత్ వ్యతిరేక నినాదాలు మార్మోగాయి. దేశంలో పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ కోతలు, ఇంధనం, గ్యాస్ కొరతపై ప్రధాని తారిఖ్ రెహ్మాన్ నేతృత్వంలోని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తాయి. హోం, ఇంధన శాఖల మంత్రులు రాజీనామా చేయాలని పార్టీ నేతలు డిమాండ్ చేశారు. ఈ ఆందోళనల్లో భాగంగా నేషనల్ సిటిజన్ పార్టీ (ఎన్‌సీపీ) నిర్వహించిన భారీ ర్యాలీలో భారత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఢాకాలోని నేషనల్ మ్యూజియం ఎదుట శుక్రవారం ఈ ర్యాలీ నిర్వహించారు. ఎన్‌సీపీ కన్వీనర్ నహీద్ ఇస్లాం నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో వేలాది మంది పాల్గొన్నారు. 'ఢిల్లీ కాదు.. ఢాకా' అంటూ నేతలు నినాదాలు చేయగా, సభకు హాజరైనవారు 'ఢాకా.. ఢాకా' అంటూ స్పందించినట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారమైన వీడియోలు చూపించాయి. 2024లో షేక్ హసీనా ప్రభుత్వాన్ని గద్దె దించిన విద్యార్థుల ఉద్యమం నుంచి ఎన్‌సీపీ ఆవిర్భవించింది. ర్యాలీలో నహీద్ ఇస్లాం భారత్‌పై ఆరోపణలు చేశారు. బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా భారత్ కుట్రలు చేస్తోందని, సరిహద్దుల్లో హత్యలు జరుగుతున్నాయని ఆరోపించారు. అసోం, పశ్చిమ బెంగాల్‌లో ముస్లింలపై వేధింపులు జరుగుతున్నాయని, ఢిల్లీలో మసీదులను కూల్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని కూడా పేర్కొన్నారు. అయితే, ఈ ఆరోపణలకు ఆధారాలను ఆయన చూపలేదని కథనం వెల్లడించింది. గంగా జలాల ఒప్పందాన్ని న్యాయంగా పునరుద్ధరించకపోతే మరోసారి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. భారత్-బంగ్లాదేశ్ మధ్య కుదిరిన 30 ఏళ్ల గంగా జలాల ఒప్పందం ఈ ఏడాది డిసెంబరుతో ముగియనుంది. బంగ్లాదేశ్‌లో గత కొన్ని నెలలుగా ఇంధన సంక్షోభం తీవ్రతరమైంది. మధ్యప్రాచ్యంలో నెలకొన్న పరిణామాల కారణంగా ఇంధన సరఫరాకు అంతరాయాలు ఏర్పడ్డాయి. బంగ్లాదేశ్ తన చమురు అవసరాల్లో 90 శాతానికి పైగా, గ్యాస్ అవసరాల్లో 30 శాతం దిగుమతులపైనే ఆధారపడుతోంది. విద్యుత్ కోతలతో వస్త్ర పరిశ్రమల్లో ఉత్పత్తి కూడా దెబ్బతింటోంది. 2026లో ద్రవ్యోల్బణం సుమారు 8.5 శాతంగా ఉండటంతో ప్రజలపై ధరల భారం పెరిగింది. గత ఏడాదితో పోలిస్తే మరో 21 లక్షల మంది పేదరికంలోకి వెళ్లినట్లు ప్రపంచ బ్యాంకు నివేదిక వెల్లడించింది. ఈ పరిస్థితులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని నహీద్ ఇస్లాం డిమాండ్ చేశారు. హోం మంత్రి సలాహుద్దీన్ అహ్మద్, ఇంధన మంత్రి ఇక్బాల్ హసన్ మహమూద్ రాజీనామా చేయాలని కోరారు. వారు పదవుల నుంచి తప్పుకోకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టి, ప్రధాని తారిఖ్ రెహ్మాన్ నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. దేశీయ సమస్యలపై మొదలైన ఈ నిరసనల్లో భారత్ వ్యతిరేక నినాదాలు కూడా వినిపించడం ఇరు దేశాల మధ్య ఇప్పటికే ఒడుదొడుకులకు లోనైన సంబంధాలపై మరోసారి చర్చకు దారితీసింది.

ప్రజల జ్ఞాపకాల నుంచి పటేల్‌ను చెరిపేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని ఆరోపణ

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌కు దక్కాల్సిన గౌరవం కాంగ్రెస్ పాలనలో లభించలేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఆయనను పక్కనపెట్టి, ప్రజల జ్ఞాపకాల నుంచి చెరిపేసేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రయత్నించిందని ఆరోపించారు. పటేల్ 151వ జయంతి సందర్భంగా శనివారం ఢిల్లీలో నిర్వహించిన 'ఏక్తా రన్' కార్యక్రమంలో అమిత్ షా మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో సర్దార్ పటేల్ స్మారకంగా ప్రపంచంలోనే ఎత్తైన విగ్రహమైన 'స్టాచ్యూ ఆఫ్ యూనిటీ'ని నిర్మించారని షా గుర్తుచేశారు. ఈ స్మారక నిర్మాణం ద్వారా పటేల్ సేవలు, ఆయన వ్యక్తిత్వాన్ని దేశవ్యాప్తంగా ప్రజలకు పరిచయం చేశారని పేర్కొన్నారు. దేశ సమైక్యతకు పటేల్ చేసిన కృషిని అమిత్ షా ప్రస్తావించారు. కేవలం 1,218 రోజుల్లోనే ఆయన అవిభాజ్య భారతదేశ నిర్మాణానికి పునాది వేశారని అన్నారు. పలువురు నాయకులు కలిసి జీవితకాలంలో సాధించలేని పనులను పటేల్ తక్కువ సమయంలోనే పూర్తి చేశారని వ్యాఖ్యానించారు. దేశాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చేందుకు ప్రజలంతా సహకరించాలని షా పిలుపునిచ్చారు. 2029 డిసెంబర్ 31 నాటికి భారత్‌ను పూర్తిగా డ్రగ్స్ రహిత దేశంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. 'నషా ముక్త్ భారత్' సాధనతోనే 'వికసిత్ భారత్' లక్ష్యం దిశగా ముందడుగు వేయగలమని అన్నారు. ఈ ఏడాది మార్చి 31 నాటికి నక్సలిజం నిర్మూలన దిశగా దేశం పురోగతి సాధించిందని పేర్కొన్నారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పటేల్ జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు షా చెప్పారు. ఆర్టికల్ 370 రద్దుతో జమ్మూకశ్మీర్ పూర్తిస్థాయిలో భారత్‌లో విలీనమైందని, నక్సలిజం నిర్మూలనకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుందని వివరించారు.

మరో న్యాయమూర్తి బాధ్యతల స్వీకరణ.. దీన్ని తిరుగుబాటుగా అభివర్ణన

పోలాండ్‌లో చాలాకాలంగా కొనసాగుతున్న న్యాయవ్యవస్థ సంక్షోభం ఒక్కసారిగా తీవ్రరూపం దాల్చింది. రాజ్యాంగ న్యాయస్థానం (కాన్స్టిట్యూషనల్ ట్రైబ్యునల్) అధ్యక్షుడు బోగ్డాన్ శ్వియెచ్‌కోవ్స్కీని సస్పెండ్ చేయడంతో దేశవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ అనూహ్య పరిణామంతో రాజధాని వార్సాలో నిరసనలు వెల్లువెత్తగా, న్యాయస్థానం వద్ద భారీగా పోలీసులను మోహరించారు. అక్టోబర్ 30న న్యాయమూర్తి అన్నా కార్విన్-పియోట్రోవ్స్కా.. అధ్యక్షుడు శ్వియెచ్‌కోవ్స్కీని, ఆయన డిప్యూటీని నెల రోజుల పాటు సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. తానే తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అయితే, న్యాయస్థానం అధికారిక సోషల్ మీడియా ఖాతా ఈ చర్యను "తిరుగుబాటు"గా అభివర్ణించడంతో గందరగోళం మొదలైంది. కొందరు నిరసనకారులు "టస్క్ ఒక ద్రోహి" అంటూ నినాదాలు చేశారు.

సంక్షోభ నేపథ్యం ఇదే

2015 నుంచి 2023 వరకు అధికారంలో ఉన్న లా అండ్ జస్టిస్ పార్టీ, రాజ్యాంగ న్యాయస్థానంలో తమకు అనుకూలురైన వారిని న్యాయమూర్తులుగా నియమించింది. ఇది న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యాన్ని దెబ్బతీయడమేనని యూరోపియన్ యూనియన్ (ఈయూ)తో పాటు దేశంలోని విపక్షాలు తీవ్రంగా విమర్శించాయి. పోలాండ్ న్యాయస్థానం స్వతంత్రంగా లేదని యూరోపియన్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ కూడా గతంలోనే తీర్పు చెప్పింది. 2023లో డొనాల్డ్ టస్క్ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, దేశంలో చట్టబద్ధ పాలనను (రూల్ ఆఫ్ లా) పునరుద్ధరిస్తామని ప్రకటించింది. అయితే లా అండ్ జస్టిస్ పార్టీకి అనుకూలుడైన దేశాధ్యక్షుడు కరోల్ నవ్‌రాకీ, ప్రభుత్వ సంస్కరణలను అడ్డుకుంటున్నారు. పార్లమెంట్ ఆమోదించిన పలువురు న్యాయ మూర్తుల ప్రమాణ స్వీకారాన్ని ఆయన నిలిపివేశారు. మరోవైపు, శ్వియెచ్‌కోవ్స్కీ కూడా కొత్త న్యాయమూర్తులను కేసులు విచారించకుండా అడ్డుకుంటున్నారనే ఆరోపణలున్నాయి.

తాజా పరిణామాలు

ఈ సంక్షోభం నడుమ సెనెగల్ పర్యటనకు వెళ్లిన అధ్యక్షుడు నవ్‌రాకీ, తన పర్యటనను మధ్యలోనే రద్దు చేసుకుని వెనక్కి వచ్చారు. "ఇలాంటి సమయంలో దేశాధ్యక్షుడు పోలాండ్‌లోనే ఉండాలి" అని ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఈ ఘటనపై ప్రధాని డొనాల్డ్ టస్క్ స్పందిస్తూ "చట్టబద్ధ పాలనను పునరుద్ధరించడం మా బాధ్యత. లా అండ్ జస్టిస్ పార్టీ పాలనలోని అరాచకత్వం తర్వాత ఈ ప్రక్రియ కఠినంగా, బాధాకరంగా ఉంటుంది. కానీ మాకు మరో మార్గం లేదు" అని స్పష్టం చేశారు. ఇంతలో, న్యాయశాఖ మంత్రి వాల్డెమార్ జ్యూరెక్.. శ్వియెచ్‌కోవ్స్కీ, ఆయన డిప్యూటీకి ఉన్న న్యాయపరమైన రక్షణను (ఇమ్యూనిటీ) ఎత్తివేయాలని కోర్టులో అభ్యర్థనలు దాఖలు చేశారు. దీంతో పోలాండ్‌లో రాజకీయ, న్యాయవ్యవస్థల మధ్య పోరు మరింత ముదిరింది.

సంపాదకీయం

ఆ అక్టోబరు 31న రోదనలూ నినాదాలే..



ట్రూప్ బజార్ నుంచి ఏదో కలకలం. దూరం నుంచి ఓ లారీ వస్తోంది. అందులో నిలబడిన జనాలు తమ చేతులు ఊపుతూ గట్టిగా అరుస్తున్నారు. దుకాణాలు, హోటళ్లు, బ్యాంకులు అన్నీ మూసుకుంటున్నట్లు షట్టర్ల చప్పుళ్లు, లారీ నా ముందుకొచ్చింది. దాని ముందుభాగాన ప్రధాని ఇందిరాగాంధీ తైలవర్ణ చిత్రపటం. దానికి ఒక పెద్ద పూలదండ వేలాడుతోంది. లారీలో నిలుచున్న యువకుల నుంచి రోదనలు, నినాదాలు వినబడుతున్నాయి. 'ఇందిరాగాంధీ అమర్ హై'. 'జబ్ తక్ చాంద్ ఔర్ సూరజ్ రహేగా, ఇందిరమ్మా, తేరా నామ్ రహేగా'. ఆమె జీవితమే ఒక విషాదాంత కావ్యం. తల్లిదండ్రుల ప్రేమ, సంరక్షణకు సంపూర్ణంగా నోచుకోని పువ్వులాంటి ఆమె బాల్యం, కౌమార జీవితం... ధీర వనిత 'జోన్ ఆఫ్ ఆర్క్'ను తన ఆదర్శమూర్తిగా స్వీకరించిన ఆమె యవ్వన కాలం, భర్తతో పొసగక ఇద్దరు చిన్న కొడుకులతో తండ్రి చెంతకు చేరటం... తండ్రి గతించిన తర్వాత 'గూంగీ గుడియా' అని ప్రతిపక్షాల అపహాస్యాలను భరించటం... అన్నీ నా కళ్లముందు తిరిగాయి. రాణి రుద్రమదేవి, రజియా సుల్తానా, చాంద్‌బీబీ, వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి మరోసారి ఈ ఉదయాన్నే ఒకేసారి చనిపోయినట్లు బాధపడ్డాను. ఇంటికి వచ్చాను. అమ్మ బావి దగ్గర బట్టలు ఉతుకుతోంది. ఎదురుగా ఉన్న రాతి అరుగు మీద కూచుని 'అమ్మా, ఇందిరాగాంధీ చనిపోయింది' అన్నాను తలదించుకుని. తన నడినెత్తిన పిడుగుపడినట్లు ముఖం పెట్టింది అమ్మ. ఇందిరమ్మ అంటే మా అమ్మకు అభిమానం. కాసేపటికి, తలవొంచుకుని కూర్చున్న నా దగ్గరికి అమ్మ వచ్చి, భుజం మీద చేయివేసి 'నానీ! ఆమె బతికున్నప్పుడు ఎమర్జెన్సీ పెట్టిందని విమర్శించేవాడివి. మరి ఇప్పుడు ఎందుకు ఇంతలా బాధపడుతున్నావు?' అని ప్రశ్నించింది. దానికి సమాధానం నా వద్దనే కాదు, బహుశా దేశంలోని ఏ ప్రతిపక్షాల వద్దా ఉండదు. ఇందిర తన మరణానికి ఒక రోజు ముందు భువనేశ్వర్‌ను సందర్శించారు. గతంలో నెహ్రూ ఈ పట్టణంలోనే జబ్బుపడి, దాంతోనే 1964లో ఢిల్లీలో మరణించారు. ఆమె కూడా తన మరణానికి ఒక రోజు ముందు భువనేశ్వర్ సభలో ప్రసంగిస్తూ 'నేనీరోజు ఇక్కడ ఉన్నాను. బహుశా రేపు నేను ఉండకపోవచ్చు. నేను ఉంటానా ఉండనా అన్నదాని గురించి నాకేమీ చింతలేదు. జీవితాన్నంతా ప్రజల కోసమే గడిపినందుకు గర్విస్తున్నాను. నా ఆఖరి శ్వాస వరకూ ప్రజల కోసమే జీవిస్తాను. ఒకవేళ నేను చనిపోతే నా ప్రతి రక్తపు చుక్కా ఈ దేశాన్ని పటిష్ఠం చేయటానికే ఉపయోగపడుతుంది' అన్నారు. ముంచుకొచ్చే మృత్యువే ఆమెతో అట్లా మాట్లాడించిందేమో? అమెరికాకు చెందిన గూఢచార సంస్థ సీఐఏ తనకు నచ్చని దేశాధినేతల్ని వరుసగా హత్య చేయిస్తోంది. వాటిని దృష్టిలో పెట్టుకునే ఆమె అట్లా ప్రసంగించారేమో? ఒడిశా పర్యటన నుంచి ఆమె ఇల్లు చేరుకుని, ఆ రాత్రంతా సరిగా నిద్ర లేకున్నా మర్నాడు ఉదయం త్వరగానే లేచారు. ఆ రోజు ఆమె నల్లటి అంచు ఉన్న కాషాయపు రంగు చీర కట్టుకున్నారు. ఆపరేషన్ బ్లూస్టార్ ఉదంతం తర్వాత ఆమె రక్షణదళంలో సిక్కులు ఉండరాదని గూఢచార వర్గాలు హెచ్చరించినా, ఇందిర వినలేదు. వారిని తొలగిస్తే సిక్కు మతస్థుల దృష్టిలో తన మీద ఉన్న నమ్మకం దెబ్బతింటుందని ఆమె అభిప్రాయపడ్డారు. కానీ చివరికి 'రక్షకులే భక్షకులు'గా మారారు. తన తండ్రి ప్రధానిగా ఉన్నప్పుడు ఆయనతో పాటు ఇందిర తీన్‌మూర్తి భవనంలోనే నివసించేవారు. దేశ విదేశీ అతిథులకు చేసే ఏర్పాట్లన్నీ స్వయంగా పర్యవేక్షించేవారు! ఇంగ్లండ్ నుంచి వచ్చిన రాజకుమారి 'అన్నే'కు ఆ సాయంత్రం ఇవ్వవలసిన విందు ఏర్పాట్ల గురించి తన ఆంతరంగిక కార్యదర్శికి సూచనలిచ్చారు. తన గురించి డాక్యుమెంటరీ ఫిల్మ్ తీయడానికి వచ్చిన రష్యా సిన్మా దర్శకుడు 'ఉస్తినోవ్'కు చాయ్ ఇవ్వాల్సిందిగా సేవకుడిని ఆదేశిస్తూనే, ఆమె 9.10 నిమిషాలకు తన నివాసగృహం నుంచి ఇవతలికి వచ్చి చెట్ల నీడలో చకచకా నడుస్తుంటే... అకస్మాత్తుగా ఆమె అంగరక్షకులు బియాంత్‌సింగ్, సత్వంత్‌సింగ్‌లు మెషిన్‌గన్‌తో కాల్చడంతో ఆమె కుప్పకూలిపోయారు. అంబులెన్స్ అందుబాటులో లేనందున ఆమెను అంబాసిడర్ కారులోనే ఎయిమ్స్‌కు తీసుకుపోయారు. ఆమె కాలేయంలోని కుడిభాగం ఛిద్రమైంది. పెద్దపేగులో పన్నెండు రంధ్రాలైనాయి. ఊపిరితిత్తిలో ఒక బుల్లెట్ చిక్కుకుపోయింది. దాంతో ఇందిర తుదిశ్వాస విడిచారు. ఆ సాయంత్రమే రాజీవ్‌గాంధీతో భారత ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేయించారు రాష్ట్రపతి. రాజీవ్ కూడా 1991లో ఒక తమిళ ఉగ్రవాది కుట్రకు బలయ్యారు. అట్లా ముగ్గురు గాంధీలు భారతదేశం కోసం తమ రక్తం ధారపోసి ప్రాణాలను అర్పించారు.

20వ వార్డులో వార్డ్ కౌన్సిలర్ అధ్యక్షతన ఎల్ నినో గూర్చి అవ గాహన కార్యక్రమం

తెహల్కా న్యూస్ భువనగిరి 31-10-2026



పట్టణ 20 వార్డులో కౌన్సిలర్ పచ్చాల జగన్ మోహన్ ఆధ్వ ర్యంలోఎల్ నినో గూర్చి అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఎవారు మాట్లాడుతూ.. వాతావర ణం దృష్టిలో ఉంచుకొని పసిఫిక్ మహాస ముద్రంలో ఉష్ణోగ్రత మా ర్పుల వల్ల జరిగే పరిణామాలు, వర్షాలుసరిగా పడకపోవడంచలి కాలం లో కూడా ఉష్ణోగ్రతలు పెరి గి ఇబ్బందికర మైన పరిస్థితులు ఉంటాయని పాడిపంటల విష యంలో కూడా కరువు పరిస్థితు లు ఏర్పడతాయని నిత్యవ సరస రుకులు ఆహార ధాన్యాల రేట్లు పెరిగిసా మాన్యులపై అధికభారం పడే అవకాశాలు ఎక్కువగా ఉ న్నందున,అందరూ జాగ్రత్తగా ఉండాలని వార్డు సభ్యులకు తెలి యజేయ డం జరిగింది. నీటి విషయంలో కూడా భూగర్భ జలాలు ఎందుకపో వడంతోమన కు మున్సిపల్ వారు వచ్చే నీటి లో కూడా కోతలు చేయడం వల్ల మనకు ఇప్పుడు వచ్చే గంట సేపు వచ్చే వాటర్ కూడా రాను న్న కాలంలో 45 నిమిషాల వరకే ఇవ్వబడును. కాబట్టి నీటిని పొదుపుగా వాడుకోవాలని సూ చించడం జరిగింది. నల్లాలు కు కచ్చితంగా ట్యాప్ లు ఫిట్టింగ్ చేయించుకోవాలని లేకపోతే మున్సిపల్ తరపున ఒక టాస్క్ ఫోర్స్ టీం పోలీసుల తో కలిసి వార్డులలో పర్యటన చేస్తారు,వారి దృష్టిలో వృధాగా పోతున్న నీరును గుర్తించి వారు ఫైన్ వేస్తారు కాబట్టి వార్డు ప్రజ లు ఈ విషయాన్ని గమనించి నీటిని వృధా చేయకుండా నల్ల లకు డమ్మీలనుబిగించుకోవాలని రానున్న కరువును తరిమికొట్టా లని,డబ్బులను,నీటిని పొదుపు గా వాడుకోవాలని,జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి బూడిద స్వామి,వార్డు ప్రజలు త దితరులు పాల్గొనడం జరిగింది.

యాదగిరిగుట్ట కొండపైననూతన కళ్యాణ మండపం రాయగిరి వద్ద స్వామి వారి స్వాగత తోర ణం నిర్మాణాలకు భూమిపూజ

తెహల్కా న్యూస్ భువనగిరి 31-10-2026

శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి వారి దివ్యక్షేత్ర అభివృద్ధి లో భాగంగా,భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాల నే లక్ష్యంతో కొండపైన నూతన కళ్యాణ మండపం రాయగిరి గ్రామం వద్ద శ్రీ స్వామివారి దివ్య స్వాగత తోరణం నిర్మాణాలకు భూమిపూజ కార్యక్రమాలు ఘ నంగా నిర్వపి ాంచారు.ఎరెండు ప్రతిష్ఠాత్మక నిర్మా ణాలను దేవస్థాన చైర్మన్ శ్రీ మన్నె సత్య నారాయణ రెడ్డి దాతగా తన స్వంతఖర్చులతో నిర్మించేందుకు ముందుకు వచ్చారు. కొండపైన నూతనకళ్యాణ మండ పనిర్మాణానికి 9.87 కోట్లు, రా యగిరి గ్రామం వద్ద స్వాగత తో రణం నిర్మా ణానికి రూ.3.16 కోట్లను వెచ్చిం చనున్నారు. ఈ రెండు నిర్మాణాలకు కలిపి మొ త్తం రూ.13.03 కోట్ల వ్యయంతో పనులు చేపట్టనున్నారు.



ఈకార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనస భ్యులు బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే కుంభం అని ల్ కుమార్ రెడ్డి, యాదగిరి గుట్ట దేవ స్థాన చైర్మన్ మన్నె సత్య నారాయణ రెడ్డి,దేవస్థాన బోర్డు సభ్యులు, ఎమ్మెల్యే గడ్డం వినోద్, టి.విజయేందర్ గౌడ్, జిల్లా కలెక్ట ర్ అనురాగ్ జయంతి దేవస్థాన కార్యనిర్వ హణాధికారి జె.భవానీ శంకర్, యాదగిరి గుట్ట మున్సిప ల్ చైర్మన్ వాణి భరత్ గౌడ్,రెవె న్యూ డివిజనల్ అధికారి,భువ నగిరి మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి రవికుమార్ తదితరులు పాల్గొ న్నారు.

16 వ వార్డులో వార్డ్ కౌన్సిలర్ అధ్యక్షతన ఎల్ నినో అవగాహన కార్యక్రమం నిర్వహించిన కౌన్సి లర్ భోజన శారద ఉదయ్ కుమార్

తెహల్కా న్యూస్ భువనగిరి 31-10-2026





16 వ వార్డులో వార్డ్ కౌన్సిలర్ అధ్యక్షతన ఎల్ నినో గూర్చి అవ గాహన కార్యక్రమం కౌన్సిలర్ భోజన శారద ఆధ్వర్యంలో నిర్వహించారు. కౌన్సిలర్ మాటా ్లడుతూ..వాతావరణం దృష్టిలో ఉంచుకొ ని పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రత మార్పుల వల్ల జరిగే వ రిణామాలు,వర్షాలు సరిగా పడ కపోవడం, చలికాలంలో కూడా ఉష్ణోగ్రతలు పెరిగి ఇబ్బందికర మైన పరిస్థితులు ఉంటాయని పాడిపంటల విషయం లో కూడా కరువు పరిస్థితులు ఏర్పడతా య నిత్యవసర సరుకులు ఆహా ర ధాన్యాల రేట్లు పెరిగిసామాన్యు లపై అధిక భారం పడే అవకాశా లు ఎక్కువగా ఉన్నందున,అంద రూ జాగ్రత్తగా ఉండాలని వార్డు సభ్యులకు తెలియజేయడం జరి గింది. నీటి విషయంలో కూడా భూగర్భ జలాలు ఎందుకపోవ డంతో మనకు మున్సిపల్ వారికి నుండి వచ్చే నీటి లో కూడా కోత లు చేయడం వల్ల మనకు ఇప్పు డు వచ్చే గంట సేపు వచ్చే నీళ్లు రానున్న కాలంలో 45 నిమిషాల వరకే ఇవ్వబడును కాబట్టి నీటి ని పొదుపుగా వాడుకోవాలని సంపులు,డ్రమ్స్ లలో నీటిని ని ల్వ చేసుకొని పొదుపుగా వాడు కోవాలని సూచించడం జరిగింది. నల్లాలకు కచ్చితంగా ట్యాప్ లు ఫిట్టింగ్ చేయించు కోవాలని లేక పోతే మున్సిపల్ తరపున ఒక టాస్క్ ఫోర్స్ టీం పోలీసులతోటి కలిసివార్డులలో పర్యటిస్తారన్నా రు.వారి దృష్టిలో వృధాగా పోతు న్న నీరును గుర్తించి వారు ఫైన్ వేస్తారు కాబట్టి వార్డు ప్రజలు ఈ విషయాన్ని గమనించి నీటిని వృధా చేయకుండా డమ్మీలను నల్లాలకు బిగించుకోవాలని,రా నున్న కరువును తరిమికొట్టాలని నీటిని పొదుపుగా వాడుకోవాల ని, జాగ్రత్తగా ఉండాలని సూచన లలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చారి ప్రశాంత్, నరేష్ అంగన్వాడీ టీచ ర్ పుష్ప,పెద్దలు తిరుమలేష్, ఆంజనేయులు,బిక్షపతి,టిప్పు పుష్పమ్మ,మహిళలు పాల్గొనడం జరిగింది.

తెలంగాణ డాక్టర్‌కు దక్కిన అరు దైన గౌరవం

-భారత ప్రభుత్వప్రతి ష్టాత్మక 'ఏక్ థా దివస్' ప్రత్యేక ఆహ్వానితుడిగా డాక్టర్ చావా రాజ్‌కుమార్ ఎంపిక.

తెహల్కా న్యూస్ భువనగిరి 31-10-2026





భారతదేశ మొట్టమొదటి ఉప ప్రధాని దివంగత శ్రీ సర్దార్ వల్ల భాయ్ పటేల్ 151 వ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఏక్ థా దివాస్ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితుడిగా తెలంగాణ వాసి శ్రీ ఆర్కె హాస్పిటల్ అధినేత డాక్ట ర్ చావా రాజ్ కుమార్ ఎంపిక అయ్యారు.ఈ సందర్భంగా గుజ రాత్ ఏక్తా నగర్ లోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద నిర్వహించు ప్రత్యేక కార్యక్రమానికి స్వయం గా మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వయంగా పాల్గొనే కార్య క్రమానికి ప్రత్యేక ఆహ్వానితులు గా డాక్టర్ రాజకుమార్ ఎంపిక కావడం చాలా గర్వకారణం. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడు తూ.. తనకు దక్కిన ఈ గౌరవాని కి చాలా సంతోషంగా ఉందని, తనను ఈ కార్యక్రమానికి ఎంపిక చేసినందుకు గాను మన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,ఎస్పీ అక్షాంక్ష యాదవ్,అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ,DM&HO DR.m. మనోహర్, మరియు Deputy DM&HO DR. సుమం త్ కి తన హృదయపూర్వక కృత జ్ఞతలు తెలియజేశారు. తన ఈ 12 సంవత్సరాల ప్రయాణంలో తన వెంటే ఉంటూ తను చెపట్టి న ప్రతి కార్యక్రమాన్ని విజయ వం తంగా నిర్వహించడం కోసం అ హర్నిశలు శ్రమించి తనతోపాటు నడుస్తూ అన్ని రకాల సేవకార్య క్రమాలలో పాలుపంచుకుంటు న్న తన మిత్రులు మరియు సిబ్బంది అందరికీ కూడా తన హృదయ పూర్వక కృతజ్ఞతలు ఈ సందర్భంగా తెలియజేశారు. అన్ని ఒడుదుడుకులలో తోడు గా ఉన్న సిబ్బందికి కుటుంబ సభ్యులకు,యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్ర ప్రజలు అందరికీ కూడా తనకు దక్కిన ఈ గౌరవాన్ని అంకితం చేస్తున్న ట్లు డాక్టర్ తెలియజేశారు.

కన్నీటి కష్టాల్లో కలం యోధుడు!

కోదాడ ,అక్టోబర్ 31

ఎనిమిదేళ్లుగా కిడ్నీ వ్యాధితో పోరాటం.. గుండెకు శస్త్రచికిత్స పూర్తయినా.. కిడ్నీ మార్పిడి కోసం ఎదురు చూపు ఆపరేషన్‌కు రూ. 20 లక్షలు అవసరం.. దాతల సాయం కోసం వేడుకోలు నిత్యం ప్రజా సమస్యలపై కలం కదిపే ఓ జర్నలిస్ట్ నేడు తన ప్రాణాలను కాపాడుకునేందుకు దాతల సాయం కోసం ఎదురుచూస్తున్నాడు. కుటుంబానికి పెద్దదిక్కు గా ఉండాల్సిన వ్యక్తి.. ఎనిమిదేళ్లుగా కిడ్నీ వ్యాధితో పోరాడుతూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన ఆవుల మల్లికార్జునరావు దీనస్థితి పలువురిని కలచివేస్తోంది.మధ్యతరగతి కుటుంబానికి చెందిన మల్లికార్జునరావు జర్నలిస్టుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. సుమారు ఎనిమిదేళ్ల క్రితం కిడ్నీ వ్యాధి బారిన పడటంతో ఆయన జీవితం ఒక్కసారిగా తలకిందులైంది. కిడ్నీ ఫెయిల్యూర్‌తో ఆరోగ్యం క్షీణించడంతోపాటు అదే సమయంలో గుండెలో రంధ్రం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. కిడ్నీ మార్పిడి కోసం జీవన్‌దాన్ పథకం కింద దరఖాస్తు చేసుకున్నప్పటికీ గుండె సంబంధిత సమస్య కారణంగా రిజిస్ట్రేషన్ సాధ్యం కాలేదు.

-ఒక ఆపరేషన్ పూర్తయింది.. మరో పరీక్ష ఎదురైంది!

గుండె సమస్యకు ఇటీవల శస్త్రచికిత్స చేయించుకోగా సుమారు రూ. 3 లక్షలు ఖర్చయ్యాయి. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని గుండె ఆపరేషన్ పూర్తి చేసుకున్న ఆయనకు ఇప్పుడు కిడ్నీ మార్పిడి రూపంలో మరో పెద్ద సవాలు ఎదురైంది. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సకు సుమారు రూ. 20 లక్షలు అవసరమవుతాయని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే వైద్య ఖర్చులతో ఆర్థికంగా చితికిపోయిన కుటుం బానికి ఇంతటి భారీ మొత్తాన్ని సమకూర్చుకోవడం భారంగా మారింది. నాన్న కోసం ఎదురుచూస్తున్న చిన్నారులు.. మల్లికార్జునరావు తల్లి, భార్య, ఇద్దరు చిన్నారులు ఆయనపైనే ఆధారపడి జీవిస్తున్నారు. కుటుంబానికి అండగా నిలవాల్సిన ఆయన అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓవైపు ఆరోగ్య సమస్యలు.. మరోవైపు ఆర్థిక ఇబ్బ ందులు.. ఇంకోవైపు తనపై ఆధారపడిన కుటుంబ భవిష్యత్తు ఆయనను కలవరపె డుతున్నాయి. ఈ పరిస్థితుల్లో దాతలు, దయార్ద్ర హృదయులు స్పందించి కిడ్నీ మార్పిడి చికిత్సకు ఆర్థిక సహాయం అందించాలని మల్లికార్జునరావు వేడుకుం టున్నారు. దాతలు తమకు తోచిన సహాయాన్ని గూగుల్ పే నంబర్ 9010201870కు లేదా ఎస్‌బీఐ కోదాడ మెయిన్ బ్రాంచ్ ఖాతా నంబర్ 20070785532, ఐఎఫ్ ఎస్‌సీ కోడ్ SBIN0006315 ద్వారా పంపించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



-నిండు ప్రాణానికి అండగా ఉందాం..

ఒక్కొక్కరి చిన్న సహాయం సైతం ఓ నిండు ప్రాణానికి అండగా నిలవగలదు. మల్లికార్జునరావుకు అండగా నిలిచి ఆయన తిరిగి ఆరోగ్యంగా కుటుంబంతో కలిసి జీవించేలా చేయూతనివ్వాలని మానవతావాదులు, జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలకు విజ్ఞప్తి. మీ సాయం ఆయన కుటుంబానికి కొండంత ధైర్యం.. ఆయన జీవితానికి కొత్త ఆశ!

బీజేపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటే ల్ జయంతి వేడుకలు

తెహల్కా న్యూస్ భువనగిరి 31-10-2026

భారతీయ జనతా పార్టీ జిల్లా క మిటీ ఆధ్వర్యంలో సర్దార్ వల్ల భాయ్ పటేల్ జయంతి కార్యక్ర మాన్ని జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసం దర్భంగా పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాయ దశ రథ మాట్లాడుతూ..ఉక్కుమనిషి ఆపరేషన్ పోలో ద్వారా నైజాం మెడలు వంచి తెలంగాణకు స్వా తంత్ర్యం అందించిన మహోన్నత వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్" అని కొనియాడారు. ఆయన జయంతిని 'జాతీయ ఐక్యత దినోత్సవం'గా జరుపుకోవడం మనందరికీ ఎంతో సంతోషకర మని స్వాతంత్ర్యం వచ్చిన తర్వా త దేశంలో ముక్కలు ముక్కలు గా ఉన్న ఎన్నో సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి, సమైక్య భారతదేశంగా రూపుది ద్దిన మహాయోధుడు పటేల్ అని అలాంటి గొప్ప వ్యక్తి ఆశయాల ను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్య క్షులు జైనపల్లి శ్యామ్ సుందర్ రెడ్డి, మంగునర్సింహా రావు,కౌన్సి లర్ బండారు స్వర్ణలత, పట్టణ ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణచారి, ఉడుత భాస్కర్, నా యకులు సుధాకర్,కానుకుంట్ల రమేష్, పెంటబోయిన నాగరాజు, ఎంగి ప్రేమలత, సాయి ప్రసాద్, ఎదగాని సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రశ్నించే కలానికి కళ్లెమా?

- ఏనుగుల వీరాంజనేయులు ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు

హైదరాబాద్, అక్టోబర్ 31(బ్యూరో చీఫ్ వైవి)

ప్రజాస్వామ్యంలో అధికారం ఎంత బలంగా ఉంటే దాన్ని ప్రశ్నించే గొంతుకలూ అంత స్వేచ్ఛగా ఉండాలి.ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నించడం,అధికార దుర్వినియోగాన్ని బయట పెట్టడం,ప్రజాధనం వినియోగంపై లెక్క అడగడం మీడియా బాధ్యత.ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిన పాలకులే సమా చారం పై నియంత్రణలు విధిస్తే ప్రజాస్వామ్యానికి ప్రమాదం.వ్యక్తిగత సమాచార పరిరక్షణ పేరుతో జర్నలిజానికి ముప్పు ఏర్పడుతోందన్న ఆందోళన సుప్రీంకోర్టుకు చేరడం ఈ నేపథ్యంలోనే చర్చకు దారితీసింది.మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన డిజిటల్ వ్యక్తిగత సమాచార పరిరక్షణ చట్టం (డీపిడీపీ)పై వార్తా సంస్థల అభ్యంతరాలు కేవలం మీడియాకు సంబంధించినవి కావు. ప్రజల సమాచార హక్కు, పాలకుల జవాబుదారీతనం,ప్రజాస్వామ్య పారదర్శ కతకు సంబంధించినవి.వ్యక్తుల వ్యక్తిగత సమాచా రాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడటం అవస రమే. అయితే ఆ లక్ష్యంతో రూపొందించిన చట్టం ప్రజా ప్రయోజనాల కోసం సమాచారాన్ని సేకరించే జర్నలిస్టుల స్వేచ్ఛకు ఆటంకంగా మారకూడదు. ప్రభుత్వ అవినీతి,అధికారుల అక్రమాలు,కార్పొరేట్ సంస్థల మోసాలపై కథనాలు రాసేటప్పుడు సంబంధిత వ్యక్తుల అనుమతి తీసుకోవాల్సి వస్తే పరిస్థితి ఏమిటి? తప్పు చేసినవారే తమపై వార్తలు రాకుండా అడ్డుకుంటే ప్రజలకు వాస్తవాలు ఎలా తెలుస్తాయి? అందుకే వ్యక్తిగత గోప్యతను పరిరక్షిస్తూనే జర్నలిజానికి స్పష్టమైన మినహా యింపులు ఉండాలన్న డిమాండ్ ప్రాధాన్యం సంతరిం చుకుంది. డిజిటల్ న్యూస్ పబ్లిషర్స్ అసోసియేషన్ తరఫున 21 వార్తా సంస్థలు ఈ చట్టంలోని నిబంద నలను సుప్రీంకోర్టులో సవాలు చేశాయి. వార్తల్లో ప్రస్తావించే వ్యక్తుల సమ్మతి,వ్యక్తిగత సమాచార వినియోగంపై పరిమితులు పరిశోధనాత్మక జర్నలిజాన్ని దెబ్బతీస్తాయని,సమాచార వనరుల గోప్యతకు ముప్పు కలిగిస్తాయని పిటిషనర్లు ఆందోళన వ్యక్తం చేశారు. సమాచారమిచ్చే వ్యక్తుల వివరాలు బయటపడతాయన్న భయం పెరిగితే ప్రభుత్వ వ్యవస్థల్లోని అక్రమాలను వెలుగులోకి తెచ్చేవారు తగ్గిపోవచ్చు. వార్త ప్రచురించిన తరువాత దాని నిజానిజాలను ప్రశ్నించడం వేరు.ప్రచురణకు ముందే ఆంక్షలు విధించే పరిస్థితి ఏర్పడటం వేరు.ఈ తేడాను ప్రభుత్వం గుర్తించాలి. ఈ వివాదంపై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యక్తిగత గోప్యత,మీడియా స్వేచ్ఛ మధ్య సమతుల్యత అవసరమని పేర్కొంది. జర్నలిజానికి సంబంధించిన సమస్యలపై మీడియా సంస్థలే సూచనలు ఇవ్వాలని కోరింది. కేంద్రానికి నోటీసులు జారీచేసిన ధర్మాసనం తదుపరి విచారణను నవంబర్ 17కు వాయిదా వేసింది. ఈ దశలో చట్టాన్ని రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించలేదు,దాని అమలుపై స్టే కూడా ఇవ్వలేదు. అయితే కోర్టు సూచించిన సమతుల్యత కీలకమైనది. గోప్యతను కాపాడటం పేరుతో భావప్రకటనా స్వేచ్ఛ ను బలహీనపరచకూడదు. అదే సమయంలో మీడియా స్వేచ్ఛ పేరుతో వ్యక్తుల హక్కులనూ విస్మరిం చరాదు. ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛను కాపాడ టమంటే ప్రభుత్వానికి అనుకూలమైన వార్తలను ప్రోత్సహించడం కాదు. ప్రభుత్వాన్ని విమర్శించే కథనాలకు,అధికారుల తప్పులను బయటపెట్టే పరిశో ధనలకు రక్షణ కల్పించడం. జర్నలిజానికి స్పష్టమైన మినహాయింపులు లేకుండా చట్టాన్ని రూపొందిం చినప్పుడు తలెత్తే సమస్యలను ముందుగానే ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదు? ఇప్పుడు అభ్యంతరాలను వింటామని చెప్పడం సరిపోతుందా? కేంద్రం వివాదా స్పద నిబంధనలను సమీక్షించి,పత్రికా స్వేచ్ఛకు భంగం కలగకుండా అవసరమైన మార్పులు చేయాలి. స్వేచ్ఛకు మద్దతు ప్రకటించడం కన్నా దానికి చట్టప రమైన భరోసా కల్పించడం ముఖ్యం.ఈ వివాదం సమాచార హక్కు చట్టానికి చేసిన మార్పులతోనూ ముడిపడి ఉంది. వ్యక్తిగత సమాచారం వెల్లడిం చడంపై ఆంక్షలు పెరిగితే ప్రభుత్వ పథకాల అమలు,ప్రజాధనం వినియోగం,అధికారుల నిర్ణ యాలపై సమాచారం పొందడం కష్టమవు తుందన్న ఆందోళన ఉంది. సమాచార హక్కు పాలకులను జవాబుదారీగా నిలబెట్టే ప్రజాస్వామ్య సాధనం.గోప్యత పేరుతో వ్యక్తిగత వివరాలను రక్షించాల్సిందే. కానీ ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన సమాచారాన్ని దాచిపెట్టడానికి ఆ నిబంధనలు ఉపయోగ పడకూ డదు. ప్రజాస్వామ్యం ఎన్నికలతోనే పూర్తికాదు. ప్రభు త్వాన్ని ప్రశ్నించే స్వేచ్ఛ, సమాచారాన్ని తెలుసుకునే హక్కు,అధికార దుర్వినియోగాన్ని బయటపెట్టే అవకా శం ఉన్నప్పుడే అది సార్థకమవుతుంది. మీడియా కూడా నిరాధార ఆరోపణలకు,వ్యక్తిగత జీవితాల్లో అనవసర జోక్యానికి దూరంగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అయితే ఆ తప్పులను సరిదిద్దే పేరు తో జర్నలిజాన్ని నియంత్రించకూడదు. కేంద్రం చట్టంలోని లోపాలను సరిదిద్ది,మీడియా స్వేచ్ఛకు స్పష్టమైన రక్షణ కల్పించాలి.ప్రజల తరఫున ప్రశ్నించే కలానికి కళ్లెం వేయడం కాదు,అది స్వేచ్ఛగా పనిచేసే వాతావరణాన్ని కల్పించాలి.ప్రశ్నలు లేని చోట జవాబుదారీతనం ఉండదు, జవాబుదారీతనం లేని పాలన ప్రజాస్వామ్యానికి మేలు చేయదు.



శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న గవర్నర్ దంపతులు



తెహల్కా న్యూస్ భువనగిరి 31-10-2026

శ్రీ జనార్ధనానంద సరస్వతి స్వా మి సంస్కృతి ట్రస్ట్ ఆధ్వర్యంలో అకో టబర్ 28 నుంచి యాదగిరి గుట్ట దేవస్థానంలో నిర్వహిస్తున్న తెలంగాణ వేద విద్వన్మహాసభ లకు శనివారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల హాజర య్యారు. ఈ సందర్భంగా యాదగిరి గుట్ట పై ఉన్న అతిథి గృహం వద్దకు చేరుకున్న రాష్ట్ర గవర్నర్ కు మంత్రి శ్రీధర్ బాబు,ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్,వారి సతీమ ణి జానకి శుక్లాలు శ్రీ లక్ష్మీనర సింహస్వామివారిని దర్శించుకు న్నారు.దర్శనానంతరం అర్చకు లు వేదమంత్రాలతో వేదాశీర్వచ నం అందజేశారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణా ధికారి భవానీ శంకర్ శ్రీ స్వామి వారి జ్ఞాపిక,ప్రసాదాలను గవర్న ర్కి అందజేశారు. అనం తరం దేవ స్థానం రూపొందించిన 2027 నూతన వార్షిక క్యాలెండరు గవర్నర్ శివప్రతాప్ శుక్ల ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం దాన కిషో ర్,దేవాదాయశాఖ కమిషనర్ హ నుమంతరావు,దేవస్థాన కార్య నిర్వహణాధికారి భవానీ శంకర్, జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు సభ్యులు లక్ష్మీనారాయణ పాల్గొ న్నారు.

పదవీ విరమణ పొందిన ఏఎస్ ఐ మహేందర్ రెడ్డికి ఘనంగా వీడ్కోలు. సేవలను అభినందిం చిన జిల్లా ఎస్పీ అక్షాన్స్ యాదవ్ ఐపీఎస్



తెహల్కా న్యూస్ భువనగిరి 31-10-2026

యాదాద్రి భువనగిరి జిల్లా నారా యణపూర్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తూ పదవీవిరమణ పొందిన మహేం దర్ రెడ్డిని జిల్లాఎస్పీ అక్షాన్స్ యా దవ్ ఐపీఎస్ ఎస్పీక్యాంపుకార్యా లయంలో ఘనంగా సన్మానించి, ఆయన పోలీస్ శాఖకు అందించి న సేవలను అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ.. పోలీస్ శాఖలో విధులు నిర్వహించడం ఎంతో బాధ్యత తో కూడుకున్నదని,ప్రజల భద్రత కోసం అంకితభావంతో సేవలం దించిన మహేందర్ రెడ్డి సేవలు అభినందనీయమని తెలిపారు. పదవీ విరమణ అనంతరం కు టుంబసభ్యులతోకలిసి ఆరోగ్యం గా,ఆనందంగా,ప్రశాంతమైన జీ వితాన్ని గడపాలని ఆకాంక్షించా రు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ,మహేందర్ రెడ్డి ని అభినందించి,పదవీ విరమణ శు భాకాంక్షలు తెలిపారు.

కూకట్‌పల్లి కాంగ్రెస్ జేఏసీ ఆధ్వర్యంలో ఢిల్లీకి 30 మందికి పైగా కాంగ్రెస్ నాయకుల పయనం

-'ఓటు బచావో -- దేశ్ కు బచావో" కార్యక్రమంలో పాల్గొనేందుకు ఢిల్లీకి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 31

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు, దేశ రాజధాని న్యూఢిల్లీలో నిర్వహించనున్న "ఓటు బచావో -- దేశ్కు బచావో" కార్యక్రమంలో పాల్గొనేందుకు కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో 30 మందికి పైగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, జేఏసీ సభ్యులు ఢిల్లీకి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో పాల్గొని, అనంతరం కూకట్పల్లి నియోజకవర్గంలో కాం గ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం, నాయకుల ఐక్యత, భవిష్యత్తు కార్యాచరణ తదితర అంశాలపై చర్చించనున్నట్లు నాయకులు తెలిపారు. కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ).

కూకట్‌పల్లిలో భారీగా ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు కార్యక్రమం!

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 31



కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీ రమ్యా గ్రౌండ్స్‌లో ఉమ్మడి హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాల ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి విజయాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో భారీ ఎత్తున గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్య క్షులు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట ్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్ర మానికి గ్రాడ్యుయేట్లు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కు కోసం నమోదు చేసుకున్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లలో కనిపించిన ఉత్సాహం, విశేష స్పందన కాంగ్రెస్ పార్టీ పట్ల వారికున్న విశ్వాసాన్ని ప్రతిబింబించింది. కాంగ్రెస్ నాయకులు రంగమోహన్, నలినీకాంత్, రవి, కళ్యాణ్, రమణల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఓటర్లతో సమన్వయం చేసుకుంటూ ఓటరు నమోదు ప్రక్రియ విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, గ్రాడ్యుయేట్ల భాగస్వామ్యం కాంగ్రెస్ పార్టీ బలోపే తానికి మరో ముందడుగు అని పేర్కొన్నారు. ప్రజా స్వామ్య పరిరక్షణతో పాటు ప్రజల అభివృద్ధి, సంక్షేమం, అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి రాఘవేందర్, ప్రకాష్ ముదిరాజ్, సుధాకర్ రెడ్డి, తూము మనోజ్ కుమార్, పిడికిటి గోపాల చౌదరి. నాగిరెడ్డి. ఇజాజ్, రమణ, అస్లాం, ఫణిందర్ నవాజ్, సల్మాన్ పాషా, లక్ష్మణ్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు. మన ఓటు మన హక్కు మన అభ్యర్థి విజయం!


బంగారం ధరలు


manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

24 kt	₹	1,38,970	10gms
22 kt	₹	1,27,300	10gms
SILVER	₹	1,85,900	1kg

Contact: 6309 111299 | 99120 10888

జగద్గిరిగుట్ట సగర సంఘం ఆధ్వర్యంలో సంఘాల నిర్మాణ కర్త దివంగత కే పి రామ్ సాగర్ సంతాప సభ

-నివాళులర్పించిన ప్రధాన, మహిళ, యువజన సంఘం నేతలు...

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 31



తెలంగాణ వ్యాప్తంగా సగర సంఘాల నిర్మాణ కర్త, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సగర సంగం మాజీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర గౌరవ సలహాదారులు దివంగత కె.పి. రామ్ సాగర్ సంతాప సభ జగద్గిరిగుట్ట సగర సంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగద్గిరిగుట్ట సగర సంగం, మహిళ, యువజన సంఘాల నాయకులు రామ్ సాగర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగద్గిరిగుట్ట సగర సంగం ఏర్పాటు సమయంలో మొట్టమొదటి అధ్యక్షుడిగా విశిష్ట సేవలు అందించిన రాంసాగర్ రాష్ట్ర వ్యాప్తంగా సంఘాల ఏర్పాటులో కీలక భూమిక పోషించారని కొనియాడారు. సంఘాలను ఏర్పాటు చేస్తే మన ఉనికి తెలుస్తోందని భావించి సగర జాతిని ఒక తాటిపై తీసుకురావడానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివి అన్నారు. గత 1992 లో సగర కులస్తులను ఏకం చేసి జగద్గిరిగుట్ట సగర సంగం స్థాపించి మొట్టమొదటి అధ్యక్షుడిగా అప్పట్లో కొనసాగడంతో పాటు తర్వాత అనేక ప్రాం తాల్లో సగర సంఘాలను నిర్మాణం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సగర సంఘం ఎన్నికలు జగద్గిరిగుట్ట సగర సంగంలో జరగడానికి ఆయన ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. రాంసాగర్ మన మధ్యన లేకపోవడం సగర జాతికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం అభివృద్ధికి నిస్వార్థంగా సేవలు అందించే ప్రతి ఒక్కరినీ జాగృతం చేసి సంఘాల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ఆయన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని వక్తలు సూచించారు. జగద్గిరిగుట్ట సగర సంగశీ అధ్యక్షులు వేముల సుదర్శన్ సాగర్ ప్రధాన కార్యదర్శి ఎం ఎస్ భీమయ్య సాగర్ కోశాధికారి వెంకటరమణ సాగర్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు,సగర మహిళా సంఘం, సగర యువజన సంఘం, సగర బంధువులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారికి ఘనంగా వసంతోత్సవ సేవ..ఘనంగా జల నారాయణు డికి నక్షత హారతి

తెహల్కా న్యూస్ భువనగిరి 31-10-2026



తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరు మల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవ స్థానంలో శనివారం రోజు ఉదయం 7 గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి మనీ మాయ శోభిత స్వర్ణ భరణము లతోపరిమళ భరిత పుష్ప మాల తో శోభాయమానంగా అలంక రించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ అష్ట లక్ష్మి మండ పంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పంచామృతాలు అనగా పసుపు సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను నయనా నంద కరంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఆలయ అర్చక స్వాములు కర్పూర మంగళ హారతులను స్వామి వారికి సమర్పించారు. ఉదయం 10:30కు శ్రీవారికి పట్టు పితంరా లు ధరింపజేసి సుగంధ భరిత పుష్ప మాలతో అలంకరించి నిత్య కళ్యాణం మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వను ల మధ్య ఆలయ ప్రధాన అర్చకు లు దిట్టకవి శ్రవణ్ స్వామి దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించగా భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని తిలకిం చి ఆనంద పరవశులైనారు. స్వామివారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్ర మంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదా న్ని స్వీకరించారు నేటి సాయం త్రం ఆలయ తిరు మడ వీధుల లో స్వర్ణగిరీష్యుని ఊరేగించగా స్వర్ణగిరి మాడవీధులు గోవింద నామాలతో మారు మోగాయి. శనివారం సందర్భంగా ఆలయా నికే ఆకర్షణీయంగా నిలిచిన జల నారాయణుడికి నక్షత్ర మంగళ హారతులను ఆలయ అర్చక స్వాములు సమర్పించారు. ఈరోజు శ్రీవారిని పలువురు ప్ర ముఖులు దర్శించు కున్నట్లు ఆ లయ వ్యవస్థాపక ధర్మకర్త మానే పల్లి రామారావు,చైర్మన్లు మానే పల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేం దుకు ముందస్తు చర్యలు తీసు కోవాలి

-నీటి వృథాను అరికట్టి, ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించాలి

-కౌన్సిలర్ సుమ య్యా తబస్సుమ్ షఫీక్ అహ్మద్.

తెహల్కా న్యూస్ భువనగిరి 31-10-2026



ఎల్‌నినో ప్రభావంకారణంగా భవి ష్యత్తులో తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశంఉన్నందున ప్రజ లు, అధికారులు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలని 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్యా తబస్సు మ్ షఫీక్ అహ్మద్ అన్నారు.పట్టణంలోని 31వవార్డు బంజా రాహిల్స్‌లో ఎల్‌నినో ప్రభావం, తాగునీటి సమస్యల నివారణ, నీటి వృథాతగ్గింపు,నీటి పొదుపు ప్రత్యామ్నాయ నీటి వనరుల వినియోగం తదితర అంశాలపై వార్డు సభ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్యా తబస్సుమ్ షఫీక్ అహ్మద్, వార్డు అధికారి గోలి నరేందర్ రెడ్డి పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లా డుతూ.. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని వేసవిలో తాగునీటి కొరత ఏర్పడకుండా ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాల్సిన అవస రం ఉందన్నారు. ప్రజలు నీటిని వృథా చేయకుండా అవసరమై నంత మాత్రమే వినియోగించా లని,ఇంటి పరిసరాల్లో నీటి లీకే జీలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచిం చారు.వర్షపు నీటి సంరక్షణ, ఇంకుడు గుంతల ఏర్పాటు,నీటి వనరుల పరిరక్షణ, పైపులైన్ల లీకేజీల నివా రణ,నీటిసరఫరాలో పొదుపు చర్యలు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. వార్డు అధికారి గోలి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నీటి సంరక్షణ పై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు మున్సిపల్ అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేసిభవిష్యత్తులో నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోత్ జ్యోతి, అనుషా,ెండ్డబోయిన రాజిత, సామల పద్మ, గుగులోతు దేవి, భూక్య పద్మ, జరపాల శారద,రామా దేవి, తాడూరి సత్తయ్య, బానోత్ సంతోష్, లక్ష్మయ్య, బానోత్ నరేం దర్ తదితరులు పాల్గొన్నారు.

భారత ఉక్కు మహిళ ఇందిరమ్మకు ఘన నివాళులు

-ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయంలో ఘనంగా ఇందిరా గాంధీ 42వ వర్ధంతి కార్యక్రమం



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 31

భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ, దేశ ఐక్యతకు, సమగ్రతకు ప్రతీకగా నిలిచిన స్వర్గీయ ఇందిరా గాంధీ గారి 42వ వర్ధంతి సందర్భంగా న్యూఢిల్లీలోని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) కార్యాలయంలో కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్లోళ్ల నాగిరెడ్డి మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి, పేదల సంక్షేమానికి, మహిళా సాధికారతకు ఇందిరమ్మ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆమె చూపిన ధైర్యసాహసాలు, నాయకత్వ పటిమ, త్యాగనిరతి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల శేఖర్ గౌడ్, అశోక్ ముదిరాజ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఇందిరమ్మకు ఘన నివాళులర్పించారు. ఇందిరమ్మ ఆశయాలు చిరంజీవి ఇందిరమ్మకు శతకోటి వందనాలు!

ఘనంగా ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి వేడుకలు



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 31

భారతరత్న దేశ ప్రథమ ఉపప్రధని హోమ్ మినిస్టర్ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా మూసాపేట్ లో గల పటేల్ విగ్రహం కు పువ్వు లా మాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణా బీసీ వికాస్ సమితి అధ్యక్షులు భాశెట్టి నర్సింగరావు గారు జయంతి కార్యక్రమం లో పాల్గొన్న నాయకులు బీసీ వికాస్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీందర్ గౌడ్, సైబరా బాద్ అధ్యక్షులు చిలక ప్రకాష్ ముదిరాజ్, మూసాపేట్ బీసీ వికాస్ సమితి అధ్యక్షురాలు కందుకూరు హారతి, ఎమ్మార్పీఎస్ నాయకులు గురజాల బాబురావు, తదితరులు పాల్గొన్నారు, నర్సింగరావు మాట్లాడుతూ పటేల్ జన్మదిన ము దేశ ఎక్త దినోత్సవ జరుపుకోంటునాం, దేశం సమాఖ్యత కోసం మరియు దేశంలో గల 500 సంస్థనాములను దేశంలో కలిపినా గొప్ప దేశభక్తుడు మన హైదరాబాద్ ను కూడా సైనికచర్య ద్వారా విముక్తి ని కలిగించిన దేశ భక్తుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని తెలియజేసారు.

మతం పేరుతో విద్వేషాలకు అడ్డుకట్ట.. మానవత్వమే ఉమ్మడి సందేశం!



హైదరాబాద్, అక్టోబరు 31:

మతం మనుషులను విడదీయ డానికి కాదు, మానవత్వంతో ఒక్కటి చేయడానికి అనే సందేశంతో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో 'బియాండ్ ది డివైడ్' సర్వమత సదస్సు శనివారం జరిగింది. జమాఅతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యం లో జరిగిన ఈ సదస్సులో చిల్కూర్ బాలాజీ అర్చకులు సి.ఎస్. రంగరాజన్, ఫాదర్ సమల మరియన్న మైఖేల్, సర్దార్ సజన్ సింగ్, భిక్కు బుద్ధపాల, గోస్వామి సుశీల్ జీ మహారాజ్, రిటైర్డ్ IPS రోహిదాస్ వాఘుమారే, ప్రొఫెసర్ సలీమ్ ఇంజనీర్ పాల్గొన్నారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ బలమని, విద్వేషాలకు సంభాషణ, అపార్థాలకు అవగాహన, విభేదాలకు పరస్పర గౌరవమే సమాధానమని ప్రముఖులు పిలుపునిచ్చారు. ప్రేమ, కరుణ, సేవ, సహజీవన విలువల తోనే శాంతి సాధ్యమని చాటిచెప్పారు.

చైతన్య వికాస్ మహిళా పొదుపు సంఘం 20వ వార్షికోత్సవం.

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.



ఎల్.బీ.నగర్, అక్టోబర్ 31,తేహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని చింతలకుంట సమీపంలో ఆర్.టీ.సీ. కాలనీ కమ్యూనిటీ హాల్ నందు చైతన్య వికాస్ మహిళా సహకార పొదుపు పరపతి సంఘం 20వ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.ఎల్.బీ.నగర్ నియోజకవర్గ పరిధిలోని చింతలకుంట చెక్‌పోస్ట్ వద్ద చైతన్య వికాస్ మహిళా సహకార పొదుపు పరపతి సంఘం లిమిటెడ్ 20వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన,పొదుపు అలవాట్ల పెంపుదల,పరస్పర సహకారం వంటి లక్ష్యాలతో మహిళా సహకార సంఘాలు నిర్వహిస్తున్న సేవలు అభినందనీయమైనవి. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తూ, కుటుంబాల అభ్యున్నతితో పాటు సమాజ అభివృద్ధిలోనూ భాగస్వాములు కావడం ఎంతో సంతోషకరం.సంఘం మరిన్ని విజయాలు సాధిస్తూ మహిళల సంక్షేమం మరియు ఆర్థిక అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పలు మహిళా సంఘాలు పాల్గొన్నారు.

ఢిల్లీలో ఇందిరాఘాట్ వద్ద ఇందిరా గాంధీకి నివాళు లర్పించిన భువనగిరి మండల కాంగ్రెస్ నాయకులు.



తెహెల్కా న్యూస్ భువనగిరి 31-10-2026

శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో ఢిల్లీలో స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఇంద్ర గాంధీ ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్లంల జంగయ్య యాదవ్, భువనగిరి పిఏ సి ఎస్ చైర్మన్ పక్కిర్ కొండల్ రెడ్డి చందుపట్ల చైర్మన్ సతీష్ పవన్, భువనగిరి ఆత్మ కమిటీ చైర్మన్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం భువనగిరి కౌన్సిలర్ తాహేరా బబ్లు భాయ్, కునూరు సర్పంచ్ శివానంద్, పార్టీ సీనియర్ నాయ కులు నానం కృష్ణ, గాద కర్ణాకర్‌లు పాల్గొన్నారు.

ఆపదలో ఉండి మెరుగైన వైద్యం కోసం చూసే ప్రతీ ఒక్కరూ ఎల్వోసీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి: బిఆర్ఎస్ నాయకులు



కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 31: తెహెల్క న్యూస్

చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 129 - సూరారం డివిజన్ సంజయ్ గాంధీ నగర్ కు చెందిన రాగి పుష్పవతి భర్త లేట్ రాగి రవి అనే లబ్ధిదారులకు మంజూరైన (రూ.3,50,000/-) ఎల్వోసీ పత్రాలను డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణతో కలిసి లబ్ధిదారుడి కుటుంబసభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కుత్బుల్లాపూర్ ప్రజలకు మరింత మెరుగైన వైద్యాన్ని అందించాలనే ఆలోచనతో పేద ప్రజల ఆరోగ్య భద్రతకై పనిచేసే నాయకులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అని, అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం అర్హులైన ప్రతి ఒక్కరూ ఎల్వోసీ సదుపాయాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, లక్ష్మణ్, పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు కార్మిక లోకం ఏకం కావాలి: ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. దత్తు నాయక్


తెహెల్కా రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 31 ప్రతినిధి ఈ.పద్మారావు కావు:



మహేశ్వరం:ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో జెండావిష్కరణ, సభ, పండ్ల పంపిణీ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పి.దేవేందర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.దత్తు నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దత్తు నాయక్ మాట్లాడుతూ:-రాజ్యాంగాన్ని రక్షించండి.. ప్రజలను కాపాడండి.. దేశాన్ని రక్షించండి అనే నినాదంతో చేపట్టిన ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. 1920 అక్టోబర్ 31న స్వాతంత్ర్య సమరయోధుడు లాలా లజపతిరాయ్ అధ్యక్షతన ప్రారంభమైన ఏఐటీయూసీకి ఘనమైన పోరాట చరిత్ర ఉందన్నారు.కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛ, భిన్నాభిప్రాయాల హక్కు, బహుళ సంస్కృతులు, మతాలు, భాషలు,సమానత్వంపై దాడులకు పాల్పడు తోందని విమర్శించారు. నిరుద్యోగం పెరుగుదల, విద్యా వ్యవస్థ నిర్వీర్యం, ధరల పెరుగుదలతో సామా న్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని పేర్కొన్నారు. విద్య,వైద్య రంగాలకు బడ్జెట్ కేటాయింపులు తగ్గిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలు,ప్రజా ఆస్తులను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని ఆరోపించారు. కార్మిక హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయడం ద్వారా కార్మిక సంఘాలపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. రైతులకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) కల్పించకుండా వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెడుతున్నారని విమర్శించారు.కార్మిక, రైతు సంఘాల వ్యతిరేకతను పట్టించుకోకుండా దేశ ప్రయోజనాలకు భంగం కలిగించే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను (ఎఫ్‌టీఏ) ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య హక్కులను కాపాడు కోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని దత్తు నాయక్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మగళ్ల రాజు,మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీశైలం,కోటేష్,యాదగిరి,ప్రవీణ్, సీని యర్ నాయకులు బ్రహ్మచారి, రవి, అంజయ్య, రాకేష్, బాలరాజు,పప్పు,సాంసంగ్ తదితరులు పాల్గొన్నారు.

చార్మినార్ టాస్క్ ఫోర్స్ మరియు బండ్లగూడ పోలీసులు గంజాయి విక్రేతను అరెస్టు చేశారు

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్



చార్మినార్ టాస్క్ ఫోర్స్ మరియు బండ్లగూడ పోలీసులు కలిసి ఒక గంజాయి విక్రేతను అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుండి 1.94 కిలోల గంజాయిని, సుమారు రూ. 1,00,000 విలువైన ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ (చార్మినార్ జోన్) బృందానికి అందిన సమాచారం మేరకు, బండ్లగూడ పోలీసులతో కలిసి చేపట్టిన ఆపరేషన్‌లో, బండ్లగూడ క్రాస్ రోడ్స్ వద్ద గంజాయిని కలిగి ఉన్న ఒక వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద నుండి 1.94 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

నిందితుడి వివరాలు:

షేక్ ఆసిఫ్, తండ్రి: దివంగత షేక్ అబ్బాస్, వయస్సు: 38 ఏళ్లు, వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం: న్యూ ఇందిరా నగర్, బండ్లగూడ, హైదరాబాద్.

స్వాధీనం చేసుకున్న వస్తువులు:

1) ఎండు గంజాయి - 1.94 కిలోలు
2) మొబైల్ ఫోన్ - 01
(స్వాధీనం చేసుకున్న గంజాయి మొత్తం విలువ సుమారు రూ. 1,00,000/-)

కేసు వివరాలు:

విచారణలో తేలిన విషయాల ప్రకారం, బండ్లగూడలోని ఇందిరా నగర్‌కు చెందిన షేక్ ఆసిఫ్ ఆటో నడుపుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. చెడు అలవాట్లు మరియు గంజాయికి బానిస కావడంతో, ఆటో నడపడం ద్వారా వచ్చే ఆదాయం అతని విలాసవంతమైన ఖర్చులకు సరిపోలేదు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో, మహారాష్ట్రలోని నాగ్‌పూర్ నుండి గంజాయిని కొనుగోలు చేసి, హైదరాబాద్‌లోని గౌస్ నగర్ మరియు క్రిస్టల్ టౌన్ కాలనీ ప్రాంతాల్లోని వ్యక్తులకు అధిక ధరలకు విక్రయించాలని నిర్ణయించుకున్నాడు. తన ప్రణాళిక ప్రకారం, అతను నాగ్‌పూర్‌కు వెళ్లి, ఒక అపరిచిత వ్యక్తి వద్ద కిలోకు రూ.5,000 చొప్పున మొత్తం 2కిలోల గంజాయిని కొనుగోలు చేశాడు. అనంతరం హైదరాబాద్‌కు తిరిగి వచ్చి, ఆ గంజాయిని తన నివాసంలో దాచి ఉంచాడు. అతడు గంజాయిని తన వెంట తీసుకుని, బండ్లగూడ క్రాస్ రోడ్స్ వద్ద వినియోగదారుల కోసం వేచి ఉన్నాడు. అందిన సమాచారం మేరకు, పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద ఉన్న సుమారు 1.94 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టులు చార్మినార్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సి. యాదెందర్, బండ్లగూడ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ శ్రీ ఆర్. దేవేందర్, చార్మినార్ జోన్ టాస్క్ ఫోర్స్ ఎస్ఐలు శ్రీ కె. రామారావు, ఎం. మహేష్, కె. శివకుమార్, బండ్లగూడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీమతి ఎన్. నాగరాణి, చార్మినార్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీస్ కానిస్టేబుల్ శ్రీ టి. ప్రశాంత్, మరియు హైదరాబాద్ కమిషనర్ టాస్క్ ఫోర్స్ (చార్మినార్ జోన్) బృందం, బండ్లగూడ పోలీస్ స్టేషన్ సిబ్బంది పర్యవేక్షణలో జరిగాయి.

హైదరాబాద్ మరో డిల్లీగా మారబోతుందా?

-ఈ ప్రాంతాల్లో మరీ ఇంత వాయు కాలుష్యమా?
-హైదరాబాద్ లో కూడా ఢిల్లీలా వాయుకాలుష్యం?
-తాజాగా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 253 నమోదు?
-పల్లెటూళ్ల కంటే నగరాల్లో అధిక వాయుకాలుష్యం?
-పారిశ్రామిక అభివృద్ధి కూడా ప్రధానకారణమా?
-వాతావరణ పరిస్థితులు కాలుష్యానికి కారణమా?
-పండగలు,వేడుకలకు కాల్చే టపాసుల వల్ల కూడా?



తెహెల్కా రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 31:

హైదరాబాద్ మరో డిల్లీ కాబోతోందా? ఇక్కడ వాయు కాలుష్యం ఆ స్థాయికి చేరుకుంటోందా? అంటే కొన్ని ప్రాంతాల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ను పరిశీలిస్తే అవుననే అనిపిస్తోంది.

-హైదరాబాద్ లో కూడా ఢిల్లీలా వాయుకాలుష్యం?

దేశ రాజధాని డిల్లీ పేరు వినగానే ఒకప్పుడు ఎర్రకోట వంటివి చారిత్రక స్థలాలు గుర్తుకువచ్చేవి. కానీ ఇప్పుడు కాలుష్యం గుర్తుకువస్తోంది. దేశంలో కాదు ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరాల జాబితాలో చేరిపోయింది మన దేశ కేపిటల్. డిల్లీని చూసి గుణపాఠం నేర్చుకోకుంటే హైదరాబాద్ పరిస్థితి కూ డా అలాగే తయారయ్యేలా ఉంది. నగరంలో రోజు రోజుకు వాయుకాలుష్య తీవ్రత పెరిగిపోతోందని అనేక రిపోర్టులు చెబుతున్నాయి.

-తాజాగా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 253 నమోదు?

గత ఏడాదికాలంగా హైదరాబాద్ లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ను పరిశీలిస్తే ఆందోళనకర విషయాలు బైటపడుతున్నాయి. సాధారణంగా ఏయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఎక్యూఐ) 50 లోపు ఉంటే గాలి స్వచ్ఛంగా ఉన్నట్లుకానీ డిల్లీల్లో అత్యధిక ఎక్యూఐ ఉంటుందంటే ఏ స్థాయిలో కాలుష్యం ఉందో అర్థంచేసుకోవచ్చు. హైదరాబాద్ లో కూడా ఎయిర్ క్వాలిటీ రోజురోజుకు పడిపోతోంది. తాజాగా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 253 గా నమోదయ్యింది. ఇది నగరం కాలుష్య కోరల్లో చిక్కుకుంటోందనే డేంజర్ బెల్స్ మోగిస్తోంది.

అభివృద్ధి చెందిన ప్రాంతాల్లోనే అత్యధిక వాయు కాలుష్యం

ఆసక్తికర విషయం ఏమిటంటే పాత హైదరాబాద్ లో వాయుకాలుష్యం తక్కువగా ఉంది. బాగా అభివృద్ధి చెందిన హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ వంటి ప్రాంతాల్లోనే ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ దారుణ స్థితికి చేరుకుంది. ఇక పారిశ్రామిక ప్రాంతాల్లో వాయుకాలుష్యం ఎంత లా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. గతవారం హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ శేరిలింగంపల్లి ప్రాంతంలో అత్యధిక వాయుకాలుష్యం ఉన్నట్లు తేలింది. ఇక్కడ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ అత్యధికంగా 253 గా నమోదయ్యింది. ఇక పటాన్ చెరు పరిధిలోని అమీన్ పూర్ లో 201 ఎక్యూఐ నమోదయ్యింది. బంజారాహిల్స్, జూబిహిల్స్, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లోనూ 150 ఎక్యూఐ ఉంటోంది. పాశమైలారం, బొల్లారం, జీడిమెట్ల, పటాన్ చెరు వంటి ఇండస్ట్రియల్ ఏరియాల్లో ఎక్యూఐ 200 చేరువగా ఉంటోంది. ఇలా హైదరాబాద్ నగం లో వాయుకాలుష్యం అంతకంతకూ పెరుగుతోంది.

-పల్లెటూళ్ల కంటే నగరాల్లో అధిక వాయుకాలుష్యం?

పల్లెటూళ్లు, చిన్నచిన్న పట్టణాల్లో కంటే నగరాల్లో వాయుకాలుష్యం ఎక్కువగా ఉంటుంది. ఇందుకు కారణం వాహనాలు రద్దీ. వాహనాలు ఎక్కువగా తిరిగే ప్రాంతాల్లో వాయు కాలుష్య ఉద్గారాలు ఎక్కు వగా విడుదలవుతాయి.

-పారిశ్రామిక అభివృద్ధి కూడా ప్రధానకారణమా?

పారిశ్రామిక అభివృద్ధి కూడా వాయుకాలుష్యానికి ప్రధాన కారణం. పరిశ్రమల నుండి వెలువడే రసా యన వాయువుల వల్ల గాలి పొల్యూట్ అవు తుంది. అందుకే పారిశ్రామిక వాడల్లో గాలి నాణ్యత దారుణంగా ఉంటుంది. వాయు కాలుష్యానికి వ్యవసాయం కూడా కారణంగా మారుతోంది. వ్యవసాయ వ్యర్థాలను రైతులు పొలా ల్లోనే తగలబెట్టడం వల్ల గాలి కాలుష్యంతో నిండి పోతోంది. డిల్లీలో అత్యధికంగా వాయుకాలుష్యం ఉండటానికి ఇదీ ఓ కారణమే.

-వాతావరణ పరిస్థితులు కాలుష్యానికి కారణమా?

వాతావరణ పరిస్థితులు కూడా వాయుకాలుష్యానికి కారణమవుతున్నాయి. సాధారణంగా శీతాకాలంలో చలితీవ్రత ఎక్కువగా ఉండటంతో మంటలు వెలిగించి చలికాచుకుంటారు. అలాగే వాహనాలు, పరిశ్రమల నుండి వెలువడే కాలుష్య కారకాలు కూడా గాల్లో కలుస్తాయి. అయితే చలికాలంలో గాలి కదలిక తక్కువగా ఉండటంతో కాలుష్య కారకాలు ఎక్కువ కాలం ఉంటాయి.

-పండగలు,వేడుకలకు కాల్చే టపాసుల వల్ల కూడా?

న్యూఇయర్, దీపావళి వంటి పండగలతో పాటు ఏ శుభకార్యం ఉన్నా, వేడకలున్నా టపాసులు కాలు స్తుంటారు. దీనివల్ల కూడా కాలుష్యం పెరుగుతోందని పర్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బిజినెస్

డబ్బును ఇలా విభజించి ఇన్వెస్ట్ చేయండి భవిష్యత్తుకు ఢోకా ఉండదు!



పెట్టుబడులు పెట్టేవారు తమ ఆర్థిక లక్ష్యాలన్నింటికీ ఒకే రకమైన రిస్క్ విధానాన్ని అనుసరించకూడదని నిపుణులు సూచిస్తున్నారు. అత్యవసర అవసరాలు, భవిష్యత్తు ఆశయాలు, తప్పనిసరిగా నెరవేర్చాల్సిన లక్ష్యాలు.. ఇలా అవసరాలను మూడు విభాగాలుగా విభజించుకుని పెట్టుబడులు పెట్టాలని చెబుతున్నారు. దీనివల్ల మార్కెట్‌లో ఒడుదొడుకులు వచ్చినా ఒక లక్ష్యానికి కేటాయించిన డబ్బు మరో అవసరానికి మళ్లించే పరిస్థితి రాదని వివరిస్తున్నారు. అత్యవసర అవసరాలకు భద్రత ముఖ్యం ఇంటి అద్దె, వైద్య ఖర్చులు, అత్యవసర నిధి వంటి స్వల్పకాలిక అవసరాలకు రిస్క్ తీసుకోకూడదు. ఇలాంటి డబ్బును పొదుపు ఖాతాలు, లిక్విడ్ ఫండ్స్ వంటి తక్కువ రిస్క్ ఉన్న సాధనాల్లో ఉంచాలని సూచిస్తున్నారు. ఇక్కడ అధిక రాబడికంటే అవసరమైనప్పుడు డబ్బు అందుబాటులో ఉండటానికే ప్రాధాన్యం ఇవ్వాలి. ఆశయాల కోసం అధిక రిస్క్ లగ్జరీ కారు కొనడం, త్వరగా పదవీ విరమణ చేయడం వంటి లక్ష్యాలు కొంత ఆలస్యమైనా పెద్దగా ఇబ్బంది ఉండదు. అందువల్ల దీర్ఘకాలిక ఆశయాల కోసం స్మాల్‌క్యాప్ ఫండ్స్, ఈక్విటీ, అంతర్జాతీయ మార్కెట్లలో పెట్టుబడులకు ప్రాధాన్యం ఇవ్వొచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అయితే మార్కెట్ ఒడుదొడుకులను తట్టుకునే సామర్థ్యం ఉండాలి.

స్టార్‌లింక్ నియంత్రణ మస్క్ చేతుల్లో ఉండకూడదు.. నోబెల్ గ్రహీత కీలక వ్యాఖ్యలు



ప్రపంచ కుబేరుడు, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ చేతుల్లో ఉన్న స్టార్‌లింక్ నియంత్రణను ఆయన నుంచి తప్పించాలని నోబెల్ బహుమతి గ్రహీత, ప్రముఖ ఆర్థికవేత్త పాల్ క్రుగ్‌మన్ అభిప్రాయపడ్డారు. ఓ ప్రైవేటు వ్యక్తి నిర్ణయాలు ఓ దేశ భద్రతపై ప్రభా వం చూపే స్థాయిలో ఉండకూడదని స్పష్టం చేశారు. స్టార్‌లింక్ ఇప్పుడు కేవలం ఇంటర్నెట్ సేవ మాత్రమే కాదని, యుద్ధంలో కీలకమైన సైనిక సాంకేతిక వ్యవస్థగా మారిందని పేర్కొన్నారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధంలో స్టార్‌లింక్ సేవల ప్రాధాన్యంపై వాల్‌స్ట్రీట్ జర్నల్ ప్రచురించిన కథనం నేపథ్యంలో క్రుగ్‌మన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ సైన్యం స్టార్‌లింక్ సేవలను ఎప్పుడు? ఎలా? ఉపయోగించాలనే విషయ ంలో మస్క్ తీసుకునే నిర్ణయాలు యుద్ధంపై నేరుగా ప్రభావం చూపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి కీలక నిర్ణయాలు వ్యాపారవేత్తల చేతుల్లో కాకుండా ప్రభుత్వాల పరిధిలో ఉండాలని పేర్కొన్నారు. 2022లో రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేసిన తర్వాత అక్కడి కమ్యూని కేషన్ వ్యవస్థలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆ సమయంలో స్టార్‌లింక్ ద్వారా ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యు త్ కేంద్రాలకు ఇంటర్నెట్ సదుపాయం అందింది. ఆ తర్వాత ఉక్రెయిన్ సైన్యం డ్రోన్ల నిర్వహణకు, యుద్ధరం గంలో సమాచార మార్పిడికి ఈ వ్యవస్థను ఉపయో గించడం ప్రారంభించింది. దీంతో స్టార్‌లింక్ ఉక్రెయిన్ రక్షణలో కీలక పాత్ర పోషిస్తోంది. అయితే, స్టార్‌లింక్‌ను ప్రమాదకర దాడుల కోసం ఉపయో గించడానికి అనుమతి లేదని మస్క్ వాదిస్తున్నారు. ఉక్రెయిన్ సైన్యం సేవా నిబంధనలను ఉల్లంఘించి దాడు లకు ఉపయోగిస్తోందని ఆరోపించారు. పౌర అవసరాల కోసం అందించే స్టార్‌లింక్, సైనిక అవసరాల కోసం రూపొందించిన స్టార్‌షీల్డ్ వేర్వేరు సేవలని కూడా ఆయన స్పష్టం చేశారు. స్టార్‌షీల్డ్ వినియోగంపై అమెరికా ప్రభుత్వానిదే నియంత్రణ అని పేర్కొన్నారు.

జియో నుంచి సరికొత్త వాయిస్ ఓన్లీ ప్లాన్లు.. రూ.147కే అపరిమిత కాల్స్!



ప్రముఖ టెలికాం సంస్థ రిలయన్స్ జియో తన వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సరికొత్త ప్రీపెయిడ్ ప్లాన్లను అందుబాటులోకి తెచ్చింది. మొబైల్ డేటాతో సంబంధం లేకుండా కేవలం అపరిమిత వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు మాత్రమే కోరుకునే వారిని లక్ష్యంగా చేసుకుని 'వాయిస్ ఓన్లీ' ప్లాన్లను ప్రవేశపెట్టింది. ఇతర టెలికాం ఆపరేటర్ల బాటలోనే జియో కూడా ఈ తరహా ప్లాన్లను ప్రకటించడం గమనార్హం. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) సూచనల మేరకు, వినియోగదారులకు మరిన్ని ఛాయిస్‌లు ఇచ్చే క్రమంలో ఈ ప్లాన్లు వచ్చాయి.ఎవరికి ఈ ప్లాన్లు ఉపయోగపడతాయి? ప్రధానంగా డేటా వినియోగం లేని లేదా చాలా తక్కువగా ఉన్న వారి కోసం ఈ ప్లాన్లు రూపొందించబడ్డాయి. ఫీచర్ ఫోన్లు వాడేవారు, స్మార్ట్‌ఫోన్ ఉన్నప్పటికీ ఇంటర్నెట్ కోసం వై-ఫైపై ఎక్కువగా ఆధారపడేవారు, లేదా రెండో సిమ్‌ను కేవలం కాల్స్ స్వీకరించడానికి, చేయడానికి యాక్టి వ్‌గా ఉంచుకునే వారికి ఈ ప్లాన్లు ఎంతో ప్రయో జనకరంగా ఉంటాయి. తక్కువ ఖర్చుతో నంబర్‌ను యాక్టివ్‌గా ఉంచుకుంటూ, అపరిమిత కాలింగ్ సౌకర్యాన్ని పొందాలనుకునే వారికి ఇవి సరైన ఎంపిక. ఇప్పటికే ఉన్న దీర్ఘకాలిక ప్లాన్లు జియో తన పోర్ట్‌ఫోలియోలో ఇప్పటికీ ఎక్కువ వ్యాలిడిటీతో కూడిన రెండు వాయిస్ ఓన్లీ ప్లాన్లను అందిస్తోంది. రూ. 448 ప్లాన్‌తో 84 రోజుల వ్యాలిడిటీ, 1000 ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి. అలాగే, రూ. 1,748 ప్లాన్‌తో 336 రోజుల వ్యాలిడిటీ, 3600 ఎస్ఎం ఎస్‌లు పొందవచ్చు. ఈ రెండు ప్లాన్లతో అదనంగా జియోటీవీ, జియోక్లౌడ్ యాక్సెస్ కూడా లభిస్తుంది. అయితే, తాజాగా ప్రవేశపెట్టిన తక్కువ ధర ప్లాన్లలో ఎలాంటి డేటా గానీ, ఓటీటీ ప్రయోజనాలు గానీ ఉండవని జియో స్పష్టం చేసింది. వినియోగదారులు ఈ కొత్త ప్లాన్లను మైజియో యాప్, జియో అధికారిక వెబ్‌సైట్ ద్వారా రీఛార్జ్ చేసుకోవచ్చు.

భారత్‌పై పాక్ గెలుపు.. ప్రధాని షెహబాజ్ షరీఫ్ పోస్టుపై ట్రోల్స్



హాంకాంగ్ వేదికగా జరుగుతున్న సిక్సెస్ టోర్నమెంట్‌లో భారత్‌పై పాకిస్థాన్ సాధించిన ఓ సాధారణ విజయం, ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. దీనికి కారణం పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చేసిన ఒక పోస్ట్. చిన్న టోర్నీలో గెలుపుకే ప్రధాని స్థాయిలో అభినందనలు తెలపడంపై నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. శుక్రవారం జరిగిన హాంకాంగ్ సిక్సెస్ 2026 గ్రూప్ 'సి' మ్యాచ్‌లో భారత్, పాకిస్థాన్ తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 6 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 88 పరుగులు చేసింది. శశాంక్ సింగ్ కేవలం 11 బంతుల్లో 40 పరుగులు చేసి మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. అనంతరం 89 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్, కేవలం 3.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి నాలుగు వికెట్ల తేడాతో గెలిచింది. పాక్ కెప్టెన్ అబ్బాస్ అఫ్రిది (8 బంతుల్లో 35), ఖవాజా నఫయ్ (12 బంతుల్లో 41 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్‌లతో జట్టును గెలిపించారు. ఈ గెలుపు అనంతరం పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "హాంకాంగ్ సిక్సెస్ 2026 ఓపెని ంగ్ క్లాష్‌లో భారత్‌పై నాలుగు వికెట్ల అద్భుత విజయానికి మా అబ్బాయిలకు అభినందనలు! ఇది మంచి క్రికెట్ మ్యాచ్. మన ఆటగాళ్లకు మద్దతుగా నిలుస్తున్న పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ బృందాన్ని కూడా అభినందిస్తున్నాను" అని పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ క్షణాల్లో వైరల్ అయింది. పలువురు నెటిజన్లు దీనిపై స్పందించారు. వరల్డ్ కప్, ఆసియా కప్ వంటి ప్రధాన టోర్నీలతో పోలిస్తే ఇది చాలా చిన్నదని, ఆరు ఓవర్ల ఫార్మాట్‌లో జరిగే ఈవెంట్‌కు ప్రధాని ఇంత ప్రాధాన్యం ఇవ్వడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇటీవలి కాలంలో కీలక మ్యాచ్‌లలో భారత్ చేతిలో పాకిస్థాన్ ఓడిపోవడాన్ని గుర్తుచేస్తూ, ఈ చిన్న గెలుపునకు సంబరపడటంపై సెటైర్లు వేశారు. మరోవైపు, షరీఫ్ ఈ మ్యాచ్‌ను "ఓపెనింగ్ క్లాష్" అని పేర్కొనడం కూడా చర్చనీయాంశమైంది. ఎందుకంటే, ఈ టోర్నీలో పాకిస్థాన్ అంతకుముందే యూఏఈతో ఒక మ్యాచ్ ఆడి ఓడిపోయింది. దీంతో ఇది పాకిస్థాన్‌కు తొలి మ్యాచ్ కాదని నెటిజన్లు గుర్తుచేశారు.

స్పోర్ట్స్

కివీస్‌పై భారీ ఓటమి కెప్టెన్ అయ్యర్ కెప్టెన్సీపై నీలినీడలు



భారత టీ20 జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ నాయకత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. న్యూజిలాండ్‌తో ఆక్లాండ్‌లో జరిగిన నాలుగో టీ20లో టీమిండియా 87 పరుగుల తేడాతో ఘోర పరాజయం పాలవడంతో, అయ్యర్ కెప్టెన్సీతో పాటు అతని బ్యాటింగ్ ఫామ్‌పైనా ప్రశ్నలు మొదలయ్యాయి.ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌ను భారత్ ఇప్పటికే వరుసగా మూడు విజయాలతో కైవసం చేసుకుంది. అయితే, శుక్రవారం నాటి మ్యాచ్‌లో ఓటమి తీరు జట్టులోని కొన్ని లోపాలను స్పష్టంగా బయటపెట్టింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్.. గ్లెన్ ఫిలిప్స్ (49 బంతుల్లో 107), మైఖేల్ బ్రేస్‌వెల్ (25 బంతుల్లో 65) విధ్వంసకర బ్యాటింగ్‌తో 7 వికెట్ల నష్టానికి 259 పరుగుల భారీ స్కోరు సాధించింది. లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన భారత్ 172 పరుగులకే కుప్పకూలింది. టీ20 క్రికెట్ చరిత్రలో పరుగుల పరంగా భారత్‌కు ఇది రెండో అతిపెద్ద ఓటమి కావడం గమనార్హం.ఈ మ్యాచ్‌లో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 11 బంతుల్లో 22 పరుగులు చేసి ఆడమ్ మిల్నే బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. అంతకుముందే సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ వంటి కీలక బ్యాటర్లు త్వరగా ఔట్ కావడంతో ఛేదన కష్టాల్లో పడింది. ఈ దశలో జట్టును ఆదుకోవడంలో కెప్టెన్‌గా అయ్యర్ విఫలమయ్యాడు.

భారత్‌పై కివీస్ కెప్టెన్ శాంట్నర్ అరుదైన ఫీట్.. ఒకే మ్యాచ్‌లో రెండు ఘనతలు!



న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. అంతర్జాతీయ టీ20 ఫార్మాట్‌లో భారత్‌పై అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా చరిత్ర సృష్టిం చాడు. ఆక్లాండ్‌లో జరిగిన నాలుగో టీ20లో నితీశ్ కుమార్ రెడ్డి వికెట్‌ను పడగొట్టడం ద్వారా శాంట్నర్ ఈ ఘనతను అందుకున్నాడు. ఈ మ్యాచ్‌కు ముందు వరకు 30 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్న తన సహచర ఆటగాడు ఇష్ సోధీని శాంట్నర్ అధిగమించాడు. దీంతో భారత్‌పై అతని వికెట్ల సంఖ్య 32కు చేరింది. ఈ జాబితాలో ఇంగ్లండ్‌కు చెందిన క్రిస్ జోర్డాన్ (24), జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్ (22) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఇదే మ్యాచ్‌లో శాంట్నర్ మరో మైలురా యిని కూడా చేరుకున్నాడు. టీ20ల్లో 150 వికెట్లు పూర్తి చేసిన మూడో న్యూజిలాండ్ బౌలర్‌గా నిలిచాడు. ఇప్పటివరకు 142 మ్యాచ్‌ల లో 151 వికెట్లు పడగొట్టాడు. ఇక, మ్యాచ్ విషయానికొస్తే.. శాంట్నర్ 24 పరుగులిచ్చి 2 వికెట్లు తీశాడు. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్, గ్లెన్ ఫిలిప్స్ (107), మైఖేల్ బ్రేస్‌వెల్ (65) చెలరేగడంతో 7 వికెట్లకు 259 పరుగుల భారీ స్కోరు చేసింది. అనంతరం భారత్‌ను 172/9 స్కోరుకే పరిమితం చేసి 87 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌ను భారత్ ఇప్పటికే 3-1 ఆధిక్యంతో కైవసం చేసుకుంది.

ద్వంద్వ ప్రమాణాలపై అనుపమ పరమేశ్వరన్ ఆవేదన



యంగ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ సోషల్ మీడియాలో పెట్టిన ఒక ఎమోషనల్ పోస్ట్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. మనుషుల ప్రవర్తనలోని ద్వంద్వ ప్రమాణాలపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి పేరునూ నేరుగా ప్రస్తావించనప్పటికీ, ఆమె వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. "ఒకప్పుడు మిమ్మల్ని తప్పు చేసినట్టు భావించేలా చేసిన పనులే, పాత్రలు తారుమారైనప్పుడు సర్వసాధారణంగా మారడం విచిత్రంగా ఉంటుంది" అంటూ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో అనుపమ పేర్కొన్నారు. సంతోషంగా ఉండటం, ఇష్టమైన వారిని మెచ్చుకోవడం వంటి చిన్న చిన్న విషయాలను కూడా తప్పుగా చిత్రీకరించారని, పదేపదే వివరణలు ఇచ్చుకునేలా చేసి, క్షమాపణలు చెప్పే స్థితికి నెట్టారని ఆమె వాపోయారు అయితే, అవే పనులను ఇప్పుడు ఇతరులు ఎలాంటి మొహమాటం లేకుండా బహిరంగంగా చేస్తున్నారని, దీన్నిబట్టి "సమస్య మనం ఏం చేశామన్నది కాదు, అది ఎవరు చేశారన్నదే ముఖ్యం" అని తనకు అర్థమైందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా తన ఫాలోవర్స్‌కు కూడా అనుపమ ఒక విజ్ఞప్తి చేశారు. ఎవరి కామెంట్‌కు రిప్లై ఇచ్చానో పోల్చి చూస్తూ తనకు ట్యాగ్‌లు, మెసేజ్‌లు పెట్టవద్దని కోరారు. "నాకు సోషల్ మీడియాకు అతీతంగా సొంత బాధ్యతలు, పోరాటాలు ఉన్నాయి. ఒత్తిడి కోసం ఆన్‌లైన్‌లో నటిస్తూ బతకలేను" అని ఆమె స్పష్టం చేశారు. కొద్ది రోజుల క్రితం ఒక ప్రేమ వ్యవహారం వల్ల మానసిక ప్రశాంతత కోల్పోయానని చెప్పిన అనుపమ, ఇప్పుడు ఈ పోస్ట్ పెట్టడంతో ఇది ఎవరిని ఉద్దేశించిందనే చర్చ జరుగుతోంది.


సుకేశ్ కేసు: నటి నోరా ఫతేహీకి ఢిల్లీ హైకోర్టు సమన్లు

బాలీవుడ్ నటి, డ్యాన్సర్ నోరా ఫతేహీకి ఢిల్లీ హైకోర్టు సమన్లు జారీ చేసింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సుకేశ్ చంద్రశేఖర్ రూ. 200 కోట్ల మనీలాండరింగ్, దోపిడీ కేసులో ప్రాసిక్యూషన్ తరఫున సాక్షిగా హాజరుకావాలని ఆదేశించింది. నవంబర్ 2న వ్యక్తిగతంగా కోర్టు ముందు హాజరు కావాలని స్పష్టం చేసింది. ఈ కేసుకు సంబంధించి దాఖలు చేసిన మూడో అనుబంధ ఛార్జిషీట్‌లో నోరా ఫతేహీని ప్రాసిక్యూషన్ విట్నెస్‌గా చేర్చారు. సీనియర్ అధికారులమంటూ బెదిరింపులకు పాల్పడిన సుకేశ్ చంద్ర శేఖర్... 2020-21 మధ్య ఢిల్లీలోని రోహిణి జైలు నుంచే ఓ పెద్ద దోపిడీ రాకెట్‌ను నడిపినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. రాన్‌బాక్సీ మాజీ ప్రమోటర్ శివిందర్ మోహన్ సింగ్ భార్య అదితి సింగ్‌ను టార్గెట్ చేసి, జైలులో ఉన్న ఆమె భర్తను విడిపిస్తానని నమ్మించి ఆమె నుంచి దాదాపు రూ. 200 కోట్లు వసూలు చేశాడనే ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. ఈ వ్యవహారంపై ఢిల్లీ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం విచారణ జరిపి... మహారాష్ట్ర కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైమ్ యాక్ట్ కింద అభియోగాలు నమోదు చేసింది. ఈ కేసు విచారణలో భాగంగా గతంలోనే ఆర్థిక నేరాల విభాగం అధికారులు నోరా ఫతేహీని సుదీర్ఘంగా ప్రశ్నించారు. సీఆర్‌పీసీ సెక్షన్ 164 కింద ఆమె వాంగ్మూలాన్ని కూడా నమోదు చేశారు. తనకు సుకేశ్‌తో నేరుగా పరిచయం లేదని, అతని భార్య లీనా మరియా పాల్ ద్వారానే మాట్లాడానని నోరా అధికారులకు తెలిపారు. 2020 డిసెంబర్‌లో చెన్నైలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమానికి కేవలం వృత్తిపరంగానే హాజరయ్యానని ఆమె వివరించారు.



ఒక్క కట్ లేకుండా 'రామాయణం'కు సెన్సార్ పూర్తి.. సినిమా రన్ టైమ్ ఎంతంటే..!

రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవి జంటగా నటించిన భారీ చిత్రం 'రామాయణ: రైజ్ ఆఫ్ ఏ లెజెండ్'కు సెన్సార్ బోర్డు 'యూ' సర్టిఫికెట్ ఇచ్చింది. సినిమా నుంచి ఒక్క సన్నివేశాన్ని కూడా తొలగించలేదు. ఎలాంటి ఆడియో మార్పులూ సూచించలేదు. దీంతో అన్ని వయసుల వారు ఈ చిత్రాన్ని చూసేందుకు మార్గం సుగమమైంది. ఈ విషయాన్ని అక్టోబర్ 30న చిత్ర బృందానికి అందించిన సెన్సార్ ధ్రువీకరణ పత్రం స్పష్టం చేసింది. 3 గంటల 15 నిమిషాల నిడివి నితేశ్ తివారీ దర్శకత్వం వహించిన ఈ చిత్ర నిడివి అంటే మూడు గంటల 15 నిమిషాలు. వాల్మీకి రామాయణం ఆధారంగా రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తొలి భాగం నవంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. రెండో భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేయాలని భావిస్తున్నారు. భారీ తారాగణంతో.. ఈ చిత్రంలో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి కనిపించనున్నారు. లక్ష్మణుడి పాత్రలో రవి దూబే, రావణుడిగా యశ్, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు. దశరథుడిగా అరుణ్ గోవిల్, శూర్పణఖగా రకుల్ ప్రీత్ సింగ్ కనిపించనున్నారు. వివేక్ ఒబెరాయ్, కునాల్ కపూర్, శోభన, లారా దత్తా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. అందరికీ చూసే అవకాశం ఇటీవల విడుదలైన కొన్ని భారీ చిత్రాలకు సెన్సార్ బోర్డు యూ/ఏ 16o సర్టిఫికెట్లు ఇచ్చింది. అయితే 'రామాయణ'కు మాత్రం ఎలాంటి వయోపరిమితులు లేని 'యూ' సర్టిఫికెట్ లభించింది. దీంతో కుటుంబ సమేతంగా సినిమా చూసేందుకు ప్రేక్షకులకు అవకాశం కలగనుంది. నమిత్ మల్హోత్రా నేతృత్వంలోని ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, డీఎన్ఈజీ, యశ్‌కు చెందిన మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ ఈ చిత్ర నిర్మాణంలో భాగస్వాములుగా ఉన్నాయి.



PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com